

అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

ఆదివారం 04 మే 2025 పేజీలు : 04


# అమరావతి ముసుగులో భారీ అవినీతి

**- వెనుకబడిన ప్రాంతాలను పణంగా పెట్టడం ఆందోళన కరం**

**- మాజీ మంత్రి సాకే శైలజానాథ్ విమర్శ**



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి శైలజానాథ్

**అనంతపురం సిటీ, మే 3 ప్రభాతవార్త**

అమరావతి ముసుగులో భారీ అవినీతికి తెరలేపారని మాజీ మంత్రి, వైసిపి శింగనమల నియోజకవర్గ సమన్వయ కర్త సాకే శైలజానాథ్ విమర్శించారు. జిల్లా వైసిపి కార్యాలయంలో ఆయన శనివారం విలేకర్లతో మాట్లాడుతూ.. దేశంలో జాతీయ రహదారులను కిలోమీటర్‌కు రూ.20 కోట్ల వ్యయంతో నిర్మిస్తుంటే రాజధాని పేరిట అమరావతిలో మాత్రం కిలోమీటర్‌కు ఏకంగా రూ.59 కోట్లు ఖర్చు చేస్తుండటం అవినీతికి పరాకాష్టకు నిదర్శనమన్నారు. ఆయా పనుల కాంట్రాక్టులను టెండర్లు లేకుండా నామినేటెడ్ పద్ధతిలో తమ వారికే కట్టబెడుతున్నారని ఆరోపించారు. అంతేకాకుండా అమరావతి ప్రాంతం కృష్ణ నది ముంపు ప్రమాదం ఉందంటూ బ్యాంకులు కూడా నిర్మాణానికి రుణాలు ఇవ్వకపోవడంతో రూ.1100 కోట్లతో ఐదు ఎత్తిపోతల పథకాలు చేపడుతుండటం ముంపు తీవ్రతను వెల్లడిచేస్తోందన్నారు. అదే విధంగా గతంలోనే అమరావతి కోసం రైతుల నుంచి సేకరించిన 34వేల ఎకరాలభూమిని బీడుపెట్టి నేడు, మరో 44 వేల ఎకరాలు సేకరిస్తున్నారని విమర్శించారు. ఒక బస్టాండ్ కట్టడానికి నిధులు లేవని చెప్పిన చంద్రబాబు అమరావతిలో అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మిస్తామని చెప్పడం హాస్యాస్పదమన్నారు. అమరావతి పేరిట అప్పులను తీసుకొచ్చి తీసుకొచ్చి ఖర్చు చేస్తూ వెనుకబడిన రాయలసీమ, ఉత్తరాంధ్ర ప్రాంతాల అభివృద్ధిని ఫణంగా పెడుతున్నారని ఆరోపించారు. ఆంధ్ర అంటే అమరావతి ఒక్కటే కాదని రాయలసీమ, ఉత్తరాంధ్రలు రాష్ట్రంలో భాగమేనని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గుర్తించారని, ఆయన విమర్శించారు. 11 నెలల కాలంలో రూ.1.50 లక్షల కోట్లు అప్పులు చేసిన చంద్రబాబు ఏ ఒక్క సంక్షేమ పథకాన్ని అందించలేదన్నారు. అమరావతి పున:నిర్మాణం పేరిట జరిగిన సభ వందల కోట్ల ప్రజాధనం వృథా తప్పా ప్రజలకు ఏ మాత్రం ఉపయోగం లేదని ఆయన విమర్శించారు. చంద్రబాబు విధానాలను మార్చుకోకపోతే ప్రజలే బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ సమావేశంలో వైసిపి జిల్లా కార్యదర్శి కొం డ్రెడ్డి ప్రకాష్‌రెడ్డి, యువజన విభాగం జిల్లా అధ్యక్షులు సాకే చంద్రశేఖర్, ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి చామలూరు రాజగోపాల్, జడ్పీటిసి నీలం భాస్కర్‌తోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.





















# స్వర్ణ వాసవి ఆవిష్కరించిన మంత్రి భరత్

## ప్రతిరోజు గోమాతను పూజిస్తానన్న మంత్రి





పొట్టి శ్రీరాములుకు నివాళులు అర్పిస్తున్న మంత్రి , స్వర్ణ వాసవి ఆవిష్కరిస్తున్న దృశ్యం

**హిందూపురం మే 3 ప్రభాతవార్త**

దక్షిణ భారతదేశంలో తొలిసారిగా శ్రీ సత్యసాయి జిల్లా హిందూపురం పట్టణం నందు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో రెండున్నర కేజీల స్వర్ణ వాసవి మాత విగ్రహాన్ని రూపొందించగా రాష్ట్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి టిజి భరత్ శనివారం ఆవిష్కరించారు. బెంగళూరు నుంచి ఆయన ఇక్కడికి ఉదయం 11:30 గంటల సమయంలో చిన్న మార్కెట్ సర్కిల్ కు చేరుకోగా పూర్ణకుంభ స్వాగతం లభించింది. ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు జేపీకే రాము, కార్యదర్శి కేపీ శ్రీకాంత్, కోశాధికారి రవీంద్రుడు ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి మంత్రి నివాళులర్పించారు. తదుపరి శ్రీ కనకా పరమేశ్వరి ఆలయం వద్దకు చేరుకోగానే ఎమ్మెల్యే కార్యదర్శి డాక్టర్ సురేంద్ర, మున్సిపల్ చైర్మన్ రమేష్ కుమార్ పుష్పగుచ్ఛం అందించి మర్యాదపూర్వకంగా కలిశారు. ఆలయంలో ఏర్పాటు చేసిన నూతన స్వర్ణ వాసవి మాత విగ్రహాన్ని లాంఛనంగా మంత్రి ఆవిష్కరించి తదుపరి ప్రత్యేక పూజలు మంగళహారతి నిర్వహించారు. ఈ సందర్భంగా స్వర్ణ విగ్రహం తయారీలో అత్యధికంగా విరాళం అందించిన 13 మంది దాతలను మంత్రి స్వయంగా సన్మానించారు. ఇంతటి గొప్ప కార్యాన్ని ఏడాదిన్నర లోపల సాధించిన సంఘం అధ్యక్షులు జేపీ కే రాముని మంత్రి సన్మానించారు. అదేవిధంగా ఇటీవల విడుదలైన టెన్త్ క్లాస్ పరీక్ష ఫలితాల్లో హిందూపురం ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి కెపి శ్రీకాంత్, పార్వతీదేవి దంపతుల కుమారుడు సాయి ఆశ్రిత్ 592 మార్కులు సాధించి సత్తా చాటడంతో మంత్రి చేతుల మీదుగా బాలుడికి ఘనంగా సన్మానం నిర్వహించారు. మంత్రి మాట్లాడుతూ ఆర్యవైశ్యులు ఎంతో కష్టపడి వ్యాపారం చేసి ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో తమ వంతు విరాళం అందిస్తూ పాల్గొంటారని గుర్తు చేశారు. మూడు రాష్ట్రాల్లో ఆర్యవైశ్యులకు ఎక్కడ లేని విధంగా ఆంధ్రప్రదేశ్ లో మంత్రి పదవి తనకు లభించింది అన్నారు. సకల భాగ్యాలను అందించే గోమాతను అందరు తప్పక ఆరాధించాలని తాను ప్రతిరోజు గోమాతను పూజిస్తానని పేర్కొన్నారు. అనంతరం వాసి ధర్మశాల ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన 800 మంది మహిళలకు ఒడిబియ్యం అందించే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో రాష్ట్ర ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు రామకృష్ణ, నాయకులు పోతుల సురేష్ పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




సాయి ఆశ్రిత్ ను సత్కరిస్తున్న మంత్రి భరత్

# పద్మ భూషణ్ పౌర సన్మాన సభకు సర్వం సిద్ధం





విద్యుత్ దీపాలంకరణ దృశ్యం , భారీగా వేదిక, గ్యాలరీ

**హిందూపురం టౌన్ మే 3 ప్రభాతవార్త**

హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ పద్మభూషణ్ పురస్కారాన్ని అందుకు న్న సందర్భంగా పట్టణంలోని ఎంజీఎం గ్రౌండ్స్ లో పెద్ద ఎత్తున పౌర సన్మాన సభ కార్యక్రమం ఏర్పాటు చేశారు. నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ బృహత్ కార్యక్రమానికి సంబంధించి విశాలమైన భారీ వేదిక, గ్యాలరీలు, మొదలగు వాటిని ఇప్పటికే సిద్ధం చేశారు. ఎమ్మెల్యే బాలయ్య కార్యదర్శి డాక్టర్ సురేంద్ర, నియోజకవర్గ కోఆర్డినేటర్ శ్రీనివాసరావు, పిఏలు వీరయ్య, బాలాజీ తోపాటు మున్సిపల్ చైర్మన్ రమేష్, మున్సిపల్ మాజీ చైర్మన్ అనిల్ కుమార్ సీనియర్ నాయకులు గ్రీన్ పార్క్ నాగరాజు, మంగేష్ తదితరులు మూడు రోజులుగా దగ్గరుండి ఏర్పాట్లను పరిశీలిస్తూ ఎక్కడ ఎలాంటి లోటుపాట్లు జరగకుండా వ్యవహరిస్తున్నారు.

హైదరాబాద్ శ్రేయస్ మీడియా సహకారంతో హిందూపురంలో మొదటిసారి భారీ ఈవెంట్ జరుగుతోంది. కాగా బాలయ్య కు భారీ సన్మానం దృష్ట్యా పట్టణ ప్రధాన వీధులు, సర్కిల్ లకు రంగు రంగుల విద్యుత్ దీపాలను అలంకరించడంతో పురం శోభాయమానంగా మారి పండుగ వాతావరణం నెలకొంది. ఆదివారం సాయంత్రం 6 గంటల నుంచి కార్యక్రమం ప్రారంభం కానుంది. బెంగళూరు నుంచి ఎమ్మెల్యే బాలయ్య నేరుగా వేదిక వద్దకు చేరుకుంటారు. కార్యక్రమం తర్వాత మరుసటి రోజు సోమవారం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయానికి వెళ్లి సువర్ణ వాసవి మాతకు స్వర్ణ పుష్పార్చన చేస్తారు. అనంతరం ఉదయం 10 గంటలకు కొట్నూర్ ఇందిరమ్మ కాలనీ వెళ్లి పొజిషన్లో ఉన్న ప్రజలకు ఇళ్ల స్థలాలను మంజూరు చేస్తారు.









# మెల్‌బోర్న్‌లో వైఎస్ఆర్‌సిపి గ్లోబల్ కనెక్ట్ పర్యటన విజయవంతంగా కొనసాగింది

**- జగనన్న పట్ల మమకారం.. ప్రజల కోసం ఉద్యమంగా మారిన ప్రవాసాంధ్రుల చైతన్యం**



సమావేశంలో మాట్లాడుతున్న ఆలూరు సాంబశివారెడ్డి

**శింగనమల, మే 3 ప్రభాతవార్త**

వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ ఎన్ఆర్ఐ విభాగ, గ్లోబల్ కోఆర్డినేటర్ ఆలూరు సాంబశివారెడ్డి »»» 4 లో...









# ఫ్యాక్షన్ చేస్తానన్న వ్యక్తితో మ్యాచ్ ఫిక్సింగా

## తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జె.సి. ప్రభాకర్‌రెడ్డి

వివరాలు 4 లో...




## వైభవంగా శ్రీవారి ప్రాకారోత్సవం




విశేషాలంకరణలో శ్రీవారు, పల్లకి సేవలో భగీరథ నవీన్ తదితరులు

హిందూపురం టౌన్ మే 3 ప్రభాతవార్త

వైశాఖమాసం శనివారం సందర్భంగా స్థానిక శ్రీ పేట వెంకటరమణ స్వామి దేవాలయంలో వైభవంగా ప్రాకార ఉత్సవం జరిగింది. ఆలయంలో విశేష అభిషేకాలు, అలంకారం నిర్వహించారు. తదుపరి శ్రీదేవి భూదేవిలతో శ్రీవారు పల్లకిలో విహరించారు. ఈ కార్యక్రమంలో భగీరథ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## పాల వెంకటాపురంలో కిషోరీ వికాసం

బ్రహ్మ సముద్రం.మే 3 ప్రభాతవార్త



కార్యక్రమంలో సూపర్వైజర్ కాసింబీ

బ్రహ్మసముద్రం సెక్టార్ పరిధిలోని పాలవెంకటాపురము పంచాయతీ మామ దూరూ గ్రామంలో కిషోరి వికాసం వేసవి శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమం ఐసిడిఎస్ సూపర్ వైజర్ కాశింబీ ఆధ్వర్యంలో ఈరోజు కిషోరీ బాలికలను సమావేశ పరచి చైల్డ్ హెల్ప్ లైన్ 1098 వుమెన్ హెల్ప్ లైన్ 181. పోలీస్ హెల్ప్ లైన్ 100. సైబర్ నేరాలు హెల్ప్ లైన్ 1930. నెంబర్స్ గురించి కిషోరిబాలికలకు అవగాహన కల్పించడం మరియు బాల్య వివాహాలు చేస్తే ఎలాంటి శిక్షలు ఉంటాయి మేనరిక వివాహాలు వలన కలిగే కలిగే నష్టాలు. గురించి కిషోరిబాలికలకు అవగాహన కల్పించడం జరిగినది ఈ సమావేశం లో అంగన్వాడి కార్యకర్తలు సుజాత వరలక్ష్మి జమున ఆశ కార్యకర్తలు కిషోరి బాలికలు తల్లిదండ్రులు హాజరైనారు

## 50 శాతం సబ్సిడీతో పశువుల దాన

పశు వైద్యాధికారి డాక్టర్ నవీన్ కుమార్.

బ్రహ్మ సముద్రం.మే 3. ప్రభాతవార్త

బ్రహ్మ సముద్రం మండలానికి త్వరలో 50 సబ్సిడీతో ప శువుల దాన పూర్తి ధర 50 కేజీలకు 1150/(పెల్లెట్స్) , రైతు వాటా 588 , (పేమెంట్ గేట్వే చార్జెస్ కలుపుకొని) పశు వైద్యశాల నుండి అందించడం జరుగును. ఈ సబ్సిడీ దాన రైతులు పొందాలంటే ప్రభుత్వం నిబంధన ప్రకారం తెల్ల రేషన్ కార్డ్ దారులు అలాగే పశుసంవర్ధక శాఖ నుండి పశు బీమా సౌకర్యం ఖచ్చితంగా పొంది ఉండాలి అలాంటివారికి ప్రప్రదమంగా ఈ సబ్సిడీ పశువుల దాన ఇవ్వడం జరుగుతుంది.ప్రభుత్వం నుండి దశలవారీగా మండలాలకి దాన ఇవ్వడం జరుగుతుంది అలాగే రైతులకు కూడా పలు దఫాలుగా మీకు అందవలసిన దాన ఇవ్వడం జరుగును. రైతులు పశుసంవర్ధక శాఖ సిబ్బంది సంప్రదించి మీ పశువులకు బీమా సౌకర్యం పొంది ఈ సబ్సిడీ దానాన్ని పొందవచ్చుపశువుల దాన మండలాలకు తక్కువ మోతాదులో వస్తున్నందున రైతులకు వారి పశుసంపదబట్టి ఒక బ్యాగ్ నుండి గరిష్టంగా మూడు బ్యాగుల వరకు ఇవ్వబడును కావున నాయకులు, ప్రజాప్రతినిధులు, రైతులు, పెద్దలు పశుసంవర్ధక శాఖ సిబ్బందికి సహకరించి ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా ముందుకు తీసుకెళ్తారని ఆశిస్తున్నాను. డాక్టర్ నవీన్ కుమార్.పశువైద్యాధికారి.

## ఘనంగా ఏఐవైఎఫ్ 66వ ఆవిర్భావ దినోత్సవం

రాయదుర్గం రూరల్, మే 03 ప్రభాతవార్త:



ఏఐవైఎఫ్ జెండాను ఆవిష్కరిస్తున్న జిల్లా అధ్యక్షులు కొట్రేష్

పట్టణంలో ఏఐవైఎఫ్ 66వ ఆవిర్భావ దినోత్సవాన్ని శనివారం ఏఐవైఎఫ్ తాలుకా అధ్యక్షులు కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు కావలి కొట్రేష్ ముఖ్యఅతిథులుగా హాజరై ఏఐవైఎఫ్ జెండాను ఆవిష్కరించి ప్రసంగించారు. అనంతరం ఆయనమాట్లాడుతూ 1959 మే 3వ తేదీన ఏఐవైఎఫ్ ఆవిర్భవించి యువత హక్కుల కోసం నిరుద్యోగ సమస్యలు తీర్చడానికి సమ సమాజస్థాపనకై నిరంతరం కేంద్ర,రాష్ట్రప్రభుత్వాలను ప్రశ్నిస్తున్న అఖిల భారత యువజన సమాఖ్య కృషి చేస్తుందన్నారు. ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండాను ఆవిష్కరించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఏఐవైఎఫ్ జాతీయయ మహాసభలను తిరుపతిలో నిర్వహించడం జరిగిందని, యువతీ యువకులు నిరుద్యోగులు ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. బెంగా చట్టాన్ని అమలు చేయాలని, ప్రైవేట్ సెక్టార్లలో రిజర్వేషన్లు అమలు చేయాలని, మతసామరస్యాన్ని కాపాడడం అందరి బాధ్యత అని తెలిపారు. దేశ వ్యాప్తంగా ఉన్న ఖాళీలను భర్తీ చేయాలని, ఎంఎస్ఎంఈ కంపెనీలు ఏర్పాటు చేస్తూ స్థానిక నిరుద్యోగులకే అవకాశం ఇవ్వాలని, కంపెనీల ద్వారా భూములు నష్టపోతున్న రైతులకు తగిన నష్టపరిహారాన్ని అందించి వారికి సత్వరమే న్యాయం చేయాలని, భర్తీ ఆమార పదార్థాలను నిలువరించడంలో రాష్ట్రప్రభుత్వం విఫలం చెందిందని, రాష్ట్ర వ్యాప్తంగా బెట్టింగ్ గంజాయి మాదక ధ్రవ్యాల అసాంఘిక శక్తులు రెచ్చిపోవడం పదివేల గౌరవం వేతనంతో వాలంటీర్లను కొనసాగిస్తామని చెప్పి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు మాట తప్పారని, ఇచ్చిన మాట నిలలలలలబెట్టుకోవాలని కోరుతున్నామన్నారు. ఎన్నికల హామీల్లో భాగంగా ఆంధ్రప్రదేశ్ యువతీ యువకులకు నిరుద్యోగ భృతి పథకం ద్వారా ప్రతి నెల తగినంత నిధులను అందించి ఆదుకుంటామని హామీ ఇచ్చి ఇప్పటివరకు 11నెలలు అవుతున్న ప్రభుత్వం ఎక్కడ ఉసేతకపోవడం దుర్మార్గమని, తక్షణమే ఈ రాష్ట్ర యువతను ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం ఏఐవైఎఫ్ జెండావిష్కరణను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా సమితి సభ్యులు నాగయ్య, గంగాధర్, దివాకర్, ప్రశాంత్, కిషోర్, రామాంజి, మల్లికార్జున, వినయ్, మంజు, రమేష్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా విద్య విభాగ ప్రధాన కార్యదర్శిగా జి.మహేష్

రాయదుర్గం రూరల్, మే 03 ప్రభాతవార్త:



జి.మహేష్ ఫైల్‌ఫోటో

వైయస్ఆర్‌సిపి జిల్లా విద్యా విభాగ ప్రధాన కార్యదర్శిగా జి.మహేష్‌ను అధిష్టానం ఎన్నుకున్నట్లు ఆయన శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి ఈపదవిని అందించడం చాలా సంతోషంగా ఉందని, పార్టీఅధిష్టానం ఇచ్చిన ఈ పధవికి నావంతు సహాయసహకారాలు అందిస్తానని ఆయన తెలిపారు. నాకు జిల్లా విద్యా విభాగ ప్రధాన కార్యదర్శిగా ఎన్నిక చేసిన మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి మరియు అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంతవెంకటరామిరెడ్డికి, నియోకవర్గం సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు తెలియజేశారు.

## వర్షం పడితే ఇళ్లలో వర్షపు నీరు....

డి.హీరేహాళ్, మే 03 ప్రభాతవార్త:



ఇళ్లలోకి వెళుతున్న వర్షపు నీరు

డి.హీరేహాళ్ మండలంలోని జాజరకల్లు గ్రామంలో వర్షం పడిందంటే చాటు ఇళ్లలోకి నీరు చేరుతున్నాయని ఆ గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి సారి వర్షం వచ్చినప్పుడల్లా వర్షపు నీరు ఇళ్ల ముందర నిలబడటంతో పాటు ఇళ్లలోకి కూడా వస్తున్నాయని గ్రామ ప్రజలు చెబుతున్నారు. గత ఆరు సంవత్సరాల నుండి ఈ సమస్యను అధికారుల దృష్టికి తీసుకుపోయినా ప్రయోజనం లేకుండా పోయిందని, మా గ్రామం వైపు అధికారులు కన్నేతి కూడా చూడటం లేదని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షం వచ్చిన ప్రతిసారి ఇళ్లలోని నీటిని బయటికి పారివేస్తున్నామని, ఇళ్లలోను మరియు ఇళ్ల ముందర బురద చేరుకొని దోమలు వ్యాప్తి చెంది రోగాల పాలవుతున్నామని వారు ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు గ్రామానికి చేరుకొని ఈ సమస్యను పరిష్కరించాలని, ఇళ్లలోని నీరు రాకుండా తగు చర్యలు చేపట్టాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## వేసవి విజ్ఞాన శిబిరాలను సద్వినియోగం చేసుకోండి....

డి.హీరేహాళ్, మే 03 ప్రభాతవార్త:



శిక్షణా శిబిరంలో మాట్లాడుతున్న గ్రంథాలయ అధికారి మరియు హెచ్ఎంలు

డి.హీరేహాళ్ మండల కేంద్రంలోని శాఖ గ్రంథాలయంలో సమ్మర్ క్యాంపు వేసవి విజ్ఞాన శిక్షణ శిబిరాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని గ్రంథాలయ అధికారి హెచ్.ఉషారాణి పేర్కొన్నారు. శాఖ గ్రంథాలయంలో జరుగుతున్న సమ్మర్ క్యాంపులో భాగంగా శనివారం పలు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారిని మాట్లాడుతూ విద్యార్థులు గ్రంథాలయాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని, వేసవి విజ్ఞాన శిబిరాలు ముఖ్యఉద్దేశమని, గ్రంథాలయానికి రోజు రావాలని విద్యార్థులు తమకు నచ్చిన పుస్తకాలు తీసుకొని చదువుకోవాలని పేర్కొన్నారు. ఈ వేసవి విజ్ఞాన శబిరాలు ముఖ్యఅతిథిగా జడ్పిహెచ్‌స్కూల్ ఉపాధ్యాయురాలు గాయత్రి పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులతో ఇంగ్లీష్ స్టోరీ బుక్స్ చదివించడం, విద్యార్థులకు గ్రంథాలయ ఆవశ్యకత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో 20మంది విద్యార్థులకు ఆటలాడించి డ్రాయింగ్ నేర్పించారు.

## 4వ స్టోర్ డీలర్‌ను సస్పెండ్ చేసిన తహశీల్దారు షర్మిల

బెలుగుప్ప, మే 3 ప్రభాతవార్త

బెలుగుప్ప మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలోని ఎఫ్‌పిషాప్ నెంబర్-4 డీలర్ ఎరిస్వామిని శనివారం తహశీల్దారు షర్మిల సస్పెండ్ చేశారు. ఈ సందర్భంగా తహశీల్దారు మాట్లాడుతూ.. ప్రజలకు స్టోర్ డీలర్ అధిక ధరకు చెక్కెర వేస్తున్నారని, బియ్యం సరిగా వేయడం లేదని తూకాలు తక్కువగా వేస్తూ ప్రజలను మోసం చేస్తున్నారని, ప్రజలు ఫిర్యాదు చేయడం వల్ల తనిఖీలో భాగంగా కళ్యాణ దుర్గం ఆర్డిఓ వసంతబాబు ఆదేశాల మేరకు శనివారం తనిఖీ చేయడం వల్ల ఈ విషయాలు భయటికి పొక్కాయని అందుకోసం అతని నుంచి ఇచ్చినవెయిట్ మిషన్‌ను స్వాధీనం చేసుకున్నారు. అందులో భాగంగా 37వేలు ఇకెవైసి మండలంలో ఉండగా 36వేలు ఇకెవైసి వేసుకున్నారని, 1772 ఇకెవైసి ప్రజలు తొందరగా వేసుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రమాదేవి, విఆర్ఓ ఎరిస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్రవాదుల దాడులకు నిరసనగా ర్యాలీ

బెలుగుప్ప, మే 3 ప్రభాతవార్త



ఫ్లెక్సీతో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

బెలుగుప్ప మండల కేంద్రంలో, ఇటీవల జరిగిన ఉగ్ర దాడిలో మరణించిన వారికి ఫ్లెక్సీ ర్యాలీ నిర్వహించి ఎన్టీఆర్ సర్కిల్‌లో మరణించిన వారికి ఐదు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇలాంటి సంఘటనలు జరగడం దురదృష్టకరమన్నారు. భారతదేశ ఆర్మీకూడా పాకిస్తాన్ మీద దాడిచేసి ఉగ్రవాదులను మట్టుబెట్టాలని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నారాయణస్వామి, బాబు, భీమన్న తదితరులు పాల్గొన్నారు.

## నేడు కళ్యాణదుర్గంలో విశ్వగురు శ్రీ బసవేశ్వర జయంతి ఉత్సవాలు

కళ్యాణదుర్గం, మే 3 ప్రభాతవార్త

విశ్వగురు శ్రీబసవేశ్వర జయంతోత్సవాలను ఆదివారం కళ్యాణదుర్గం పట్టణంలో వైభవంగా నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు కరణం మల్లికార్జున బాబు, ఆర్జీ శివశంకర్, గోంచికార్ మల్లికార్జున తెలిపారు. ఉదయం బసవేశ్వర నగర్ వద్ద ఉన్న శ్రీ బసవేశ్వర విగ్రహానికి పూజలు నిర్వహించి అనంతరం పట్టణ పురవీధుల్లో శోభాయాత్ర సాగించి పద్మావతి సమేత గోవిందరాజులు కళ్యాణమండపంలో జయంతోత్సవాలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కళ్యాణదుర్గం శ్రీ విరక్తి గవి మఠం పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ కళ్యాణ స్వాములవారు పాల్గొంటారని, ఈ కార్యక్రమంలో వీరశైవులు భక్తులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ బసవేశ్వర జయంతోత్సవాలను వైభవంగా నిర్వహించేందుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## అమరావతిలో తప్పిపోయిన దుబ్బార్లపల్లి వాసి

రామగిరి, మే 3 ప్రభాతవార్త



దేవజ్జి గజ్జిలప్ప

మండల పరిధిలోని దుబ్బార్లపల్లి గ్రామానికి చెందిన దేవజ్జి గజ్జిలప్ప అమరావతిలో జరిగిన ప్రధానమంత్రి నరేంద్రమోదీ సమావేశానికి వెళ్లి తప్పిపోయినట్టు గ్రామస్తులు తెలిపారు. ఇతను గురువారం రాత్రి పేరూరు నుంచి వెళ్లిన బస్సులో అమరావతి పున:ప్రారంభోత్సవ సభకు వెళ్లాడు. అక్కడ ఆ జనంలో కనబడకుండా పోయాడు. అతని కోసం ఎంత గాలించినా కనిపించకపోవడంతో విదిలేక బస్సు తిరిగి వచ్చింది. దీంతో ఆయన ఎవరికైనా కనిపించినా వెంటనే రామగిరి టిడిపి మండల కన్వీనర్ సుధాకర్‌కు 8374594669, దేవజ్జి వెంకటేష్ 9440260494 నెంబర్లకు సమాచారం అందించాలని గ్రామస్తులు కోరారు.

## ప్రతిభ చూపిన ఎన్‌సిసి క్యాడేట్లు....



ఎన్‌సిసి క్యాడేట్లను అభినందిస్తున్న కళాశాల యాజమాన్యం

రాయదుర్గం రూరల్, మే 03 ప్రభాతవార్త:

పట్టణ సమీపంలోని కేటిఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు రాయదుర్గం ఎన్సిసి విభాగానికి చెందిన ఐదుగురు క్యాడెట్స్ ఇటీవల కర్నూలులో జరిగిన ఇంటర్ డైరెక్టరేట్ షూటింగ్ ఛాంపియన్షిప్ పోటీలలో ప్రతిభ కనపరిచారని ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్.రఘురామమూర్తి తెలిపారు. ఈ సందర్భంగా ఎన్సీసి క్యాడేట్లు ఆరవింద్, వంశీ, ఆసియా భాను, గౌతమి, లీలావతులను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్.రఘురామమూర్తి అబినందించారు. ఈ విధంగానే ఎన్సిసి యూనిట్‌కు కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆయన అభిలషించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాసులు, ఎన్సిసి ఏఎన్ఓ కిరణ్ జక్కల, ఆధ్యాపకులు పరీషాఫిర్దోష్, సునీల్ కన్నా, బాల నరసింహులు, బాబు ఎన్ఎస్ఎస్‌పిఓడి నారాయణ మరియు ఎన్సిసి క్యాడెట్లు పాల్గొన్నారు.

## నాటు సారా తయారీదారులపై విస్తృత దాడులు

కళ్యాణదుర్గం రూరల్ మే 3 ప్రభాతవార్త

అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ప్రొహి భూషణ్ ఎక్సైజ్ అనంతపురం వారి ఆదేశాల మేరకు నాటు సారా నిర్మూలన కొరకు ప్రభుత్వం నిర్ణయించిన 2.0 కార్యక్రమంలో భాగంగా శనివారం రోజున ఉదయం 6 గంటలకు కళ్యాణదుర్గం మండల పరిధిలోని పి టి ఆర్ పల్లి దిగువ తాండ వర్లి తాండ శివరాల్లో నాటు సారా తయారీదారులపై దాడులు నిర్వహించి నాటు సారా తయారు చేసే వారిపై రెండు కేసులు నమోదు చేసి 2 లీటర్లు నాటు సారా ను స్వాధీనం చేసుకొని 230 లీటర్ల నాటు సారా తయారీకి పనికి వచ్చు ఊటను ధ్వంసం చేసి ఈ కేసులలో ముద్దాయలను విలీనం చేయడం జరిగినది. ఈ దాడులలో జి శంకర్ ప్రోహిభూషణ్ ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ కళ్యాణదుర్గం లక్ష్మి, సుహాసిని, ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ అనంతపురం హెచ్ ఆర్ ప్రసాద్, ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ ఈ ఎస్ టి ఎఫ్ అనంతపురం ఎం కృష్ణమూర్తి ఎక్సైజ్ బిఎంపీపీ కళ్యాణదుర్గం ఏ రమేష్ ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ కనేకల్ మరియు ఎం సుధాకర్ ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ కళ్యాణదుర్గం వారి సిబ్బంది పీరు నాయక్ హెడ్ కానిస్టేబుల్ మోహన్, భీమేష్ కానిస్టేబుల్స్ ఈ దాడుల్లో పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంతోనే నేసేపేట రోడ్డుకు మోక్షం- క్లస్టర్ ఇన్‌చార్జ్ ఆనందరాజులు

కణేకల్లు, మే 03 ప్రభాతవార్త:



నూతన రోడ్డును చూపుతున్న క్లస్టర్ ఇన్‌చార్జ్ ఆనందరాజులు

కణేకల్లు మండల కేంద్రంలోని విద్యుత్ కార్యాలయం ముందు నేసేపేటకు పోవుదారి గత 25సంవత్సరాల క్రితం రోడ్డు పాడైపోయి గుంతలు గుంతలుగా రోడ్డంతా మారిపోయింది. రోడ్డుపక్కన దిబ్బలు వేసుకొని ఇరుకుగా ఉండేది. చాలా మంది ద్విచక్ర వాహనదారులు కిందపడి ఆసుపత్రి పాలయ్యారు. గతంలో స్థానిక తెలుగు దేశంపార్టీ నాయకులకురోడ్డు దుస్థితిని ఆ కాలనీ వాసులు వారి దృష్టికి తీసుకువచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఈ రోడ్డుకు 20అడుగుల వెడెల్పుతో సీసీ రోడ్డు నిర్మించారు. ఈ సిసిరోడ్డు పనులు తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇన్‌చార్జ్ ఆనందరాజులు పర్యావేక్షణలో అతి త్వరగా రోడ్డుని పూర్తి చేయించారు. ఎన్ఆర్జీఎస్ గ్రాండ్‌తో రూ.24లక్షలతో ఈ పనులను పూర్తి చేసినట్లు ఆనందరాజులు తెలిపారు. 25సంవత్సరాల తర్వాత నేసేపేట రోడ్డుకు మోక్షం వచ్చినందుకు ఆ కాలనీ వాసులు తెలుగుదేశం పార్టీ నాయకులకు, క్లస్టర్ ఇన్‌చార్జ్ ఆనందరాజులు, కన్వీనర్ లాలెప్పకు కృతజ్ఞతలు తెలిపారు.

## వైసిపి కార్యకర్త మృతికి నివాళులర్పించిన నాయకులు

కణేకల్లు, మే 03 ప్రభాతవార్త:



నివాళులు అర్పిస్తున్న వైసిపి నాయకులు

మండల పరిధిలోని పుల్లంపల్లి గ్రామంలో అనారోగ్యం కారణంగా మృతి చెందిన వైయస్ఆర్‌సిపి సీనియర్ నాయకుడు కురుబ సుంకన్న పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మారెంపల్లి మారెన్న, జిల్లా సెక్రెటరి గనిగేర పాటిల్ నాగిరెడ్డి, మండల కన్వీనర్ పాటిల్ బ్రహ్మానందరెడ్డి, మాజీ మండల కన్వీనర్ ఆలూరు చిక్కన్న, జిల్లా సెక్రెటరీ ఆదిసద్గురు చంద్రశేఖర్‌రెడ్డి, బీసీసెల్ కార్యదర్శి రచ్చుమర్రి హళ్లి నాగరాజు, జిల్లా కార్యదర్శి బీసీసెల్ కార్యదర్శి పుల్లంపల్లి పెద్దరెడ్డి, గోపులాపురం కృష్ణారెడ్డి, గోపులాపురం సర్పంచ్ ప్రకాష్ చౌదరి, స్థానిక నాయకులు, వైయస్ఆర్‌పార్టీ కుటుంబ సభ్యులు నివాళులు అర్పించారు.

## తెలుగు భాషా పరిజ్ఞానంతో కన్నడ భాష పట్టా పొందిన ధర్మవరం వాసి

ధర్మవరం రూరల్ మే 3 ప్రభాతవార్త



రామకృష్ణారెడ్డిని అభినందిస్తున్న నియోజవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు

తెలుగు భాష పరిజ్ఞానంతో మైసూర్ సెంట్రల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇండియన్ లాంగ్వేజెస్ (ది॥లి) నుండి భాషావరమైన కన్నడ పట్టా పొందినట్లు ధర్మవరం బిజెపి యువ మోర్చా నాయకులు రామకృష్ణారెడ్డి ఓ ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు సాహిత్యం తాను స్వతహాగా చేసిన నైపుణ్యంతో ఇతర భాషల అధ్యయనం చేయడం వల్ల భాషా పరిజ్ఞానం పెంచుకొని కన్నడ భాషాధ్యయనం చేయడం జరిగిందని గుర్తించిన ప్రభుత్వం సెంట్రల్ గవర్నమెంట్ నుండి 80 వేల రూపాయల స్టైఫండ్ పొందుతున్న తాను కన్నడ భాష యందు పట్టా పొందినట్లు ఆయన తెలిపారు. ఇదే బాటలో తమ్మిళ హిందీ భాషల పట్ల భాషాధ్యయనం చేసి పట్టు సాధించినట్లు తెలిపారు. కన్నడ భాష యందు పట్టా పొందిన రామకృష్ణారెడ్డిని ధర్మవరం భాజపా నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు పార్టీ కార్యాలయంలో రామకృష్ణారెడ్డిని ప్రత్యేకంగా అభినందించారు.

## గ్యాస్ వర్కర్ కుటుంబాన్ని పరామర్శ

అమరాపురం మే 3 ప్రభాతవార్త

మండల పరిధిలోని ఆలదపల్లి గ్రామం నందు శనివారం గ్యాస్ వర్కర్ గా విధులు నిర్వహిస్తే అనారోగ్యంతో మృతి చెందిన రామకృష్ణ కుటుంబాన్ని శ్రీ సాయి దుర్గ హెచ్ పి గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు జిబి శివకుమార్ పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుడి భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా దహన సంస్కారాలకు గాను ఐదువేల రూపాయలు సహాయాన్ని అందజేసి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. మృతుడి కుమారుడి చదువుకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్యాస్ ఆఫీస్ మేనేజర్ కరుణాకర్, సిబ్బంది తిప్పే స్వామి, రమేష్, మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.

## కట్నం కోసం వేధింపు నలుగురిపై కేసు నమోదు

బత్తలపల్లి, మే 3 ప్రభాతవార్త

పెళ్లి సమయంలో డబ్బు బంగారం ఇచ్చినా సంతానం కలిగిన తర్వాత మరోసారి కట్న కానుకలు తీసుకురావాలంటూ భర్తతోపాటు అత్త మామ వేధిస్తున్నారంటూ బాధిత మహిళ ఇచ్చిన ఫిర్యాదు మేరకు శనివారం కేసు నమోదు చేసినట్లు ఏఎస్ఐ తిరుపాలు పేర్కొన్నారు. బత్తలపల్లి మండలం గుమ్మల్లకుంట గ్రామానికి చెందిన శ్రావణిని 2019లో గద్వాల్ జిల్లా కోయిలదిన్నె గ్రామానికి చెందిన ప్రవీణ్ కుమార్ రెడ్డితో వివాహం కాగా వీరికి ఇద్దరు కుమారులు.శ్రావణి వివాహం సమయంలో కట్న కానుకలు కింద 35 తులాల బంగారు ఆభరణాలు,ఆరు లక్షల నగదు ఇచ్చినట్లు ఫిర్యాదులు పేర్కొన్నారు. గత నాలుగు సంవత్సరాల నుండి శ్రావణిని భర్త ప్రవీణ్ కుమార్ రెడ్డి,అతని తల్లిదండ్రులు నిర్మలమ్మ, కేశవరెడ్డి,అన్న విజయ్ కుమార్ రెడ్డి మూకుమ్మడిగా కట్నం కోసం తీవ్రంగా వేధింపులకు గురి చేస్తుండడంతో హైదరాబాదులోని గచ్చిబౌలి మహిళా పోలీస్ స్టేషన్లో గతంలో ఫిర్యాదు చేయగా ఇద్దరికీ ఫ్యామిలీ కౌన్సిలింగ్ ఇచ్చి పిల్లల భవిష్యత్తు కోసం కలిసి జీవించాలని చెప్పడం జరిగిందన్నారు. భర్త,అత్త,మామ,బావ ప్రవర్తన మార్చుకోకుండా వేధింపులకు గురి చేస్తుంటే పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని తల్లిదండ్రులతో మరోసారి రెండు లక్షల రూపాయలు తీసుకువెళ్లి భర్తకి ఇచ్చినట్లు ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలిపారు.శ్రావణి తల్లి పేరు మీద ఉన్న భూమిని తన కుమారుడి పేరిట రాయించాలని లేదంటే నీవు అవసరం లేదని గత సంవత్సరం నుండి తన పిల్లలను తనను పట్టించుకోకుండా అదనపు కట్నం కోసం వేధిస్తుండడంతో శ్రావణి ఫిర్యాదు మేరకు నలుగురిపై బత్తలపల్లి పోలీస్ స్టేషన్ నందు వరకట్న వేధింపులు చట్టం కింద కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## శ్రీరామ్‌రెడ్డి మంచినీటిపథకం కార్మికులకు మాదిగ ఉద్యోగుల సమాఖ్య మద్దతు

కళ్యాణదుర్గం, మే 3 ప్రభాతవార్త




శ్రీరామ్ రెడ్డి కార్మికులకు మద్దతు ప్రకటిస్తున్న మాదిగ ఉద్యోగుల ఫెడరేషన్

ఆరు మాసాలుగా వేతనాలు రాని శ్రీరామ్ రెడ్డి మంత్రి పథకం కార్మికులు 28 రోజులుగా శ్రీ సత్య సాయి పంపింగ్ స్టేషన్ వద్ద ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తున్న వారి సమస్య పరిష్కారానికి నోచుకోలేదు. అలాగే 30 మాసాలుగా పిఎఫ్ కూడా జమ కాకపోవడంతో కార్మికులు ఆందోళన బాట పట్టిన విషయం ప్రజలకు తెలిసిందే. ఈ నేపథ్యంలో శ్రీరామ్ రెడ్డి వాటర్ ప్రాజెక్ట్ కార్మికులకు మద్దతుగా మాదిగ ఉద్యోగుల సమాఖ్య నాయకులు శనివారం మాదిగ ఉద్యోగుల సమాఖ్య నాయకులు నగేష్, లక్ష్మన్న, వార్డెన్ నాగరాజు స్థానిక నాయకులతో కలిసి సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ రామ్ రెడ్డి మంచినీటి పథకంలో పనిచేస్తున్న కార్మికులు తరచూ ఎదుర్కొంటున్న వేతన, పిఎఫ్ సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ్ రెడ్డి మసీదు పథకం కార్మికులు మాదిగ ఉద్యోగుల ఫెడరేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఎపిటిఎఫ్ ధర్నాను విజయవంతం చేయండి...



ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఉపాధ్యాయులకు సూచనలు ఇస్తున్న ఎపిటిఎఫ్ నాయకులు

ధర్మవరం రూరల్ మే 3 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగంలో గత ప్రభుత్వం అవలంబించిన విధానాలనే కొనసాగిస్తూ మరింత గందరగోల పరిస్థితులను కల్పిస్తున్నది, గత ప్రభుత్వం ఆరు రకాల పాఠశాలనే నెలకొల్పితే ఈ ప్రభుత్వం తొమ్మిది రకాలపాఠశాలను ఏర్పాటుచేసిన కేంద్రం మరింతగందరగోళం సృష్టిస్తున్నది, ఒక్కొక్క పాఠశాలకి ఒక్కొక్క రకంగా ఉపాధ్యాయులను నియమించడం అభ్యంతరకరం, 12వ పిఆర్సి కమిటీని వెంటనే ప్రకటించాలని పెండింగ్ డిజైన్ విడుదల చేయాలని 30 ఐ.ఆర్ ప్రకటించాలని, ఇతర ఆర్థిక బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ దీనికి వ్యతిరేకంగా నినాదంతో ఈనెల 5న సోమవారం పట్టణంలో తాహశీల్దార్ కార్యాలయం దగ్గర ఉదయం 9గంటలకు ధర్నాకార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ ధర్నా కార్యక్రమానికి ఉపాధ్యాయుల అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని రాష్ట్ర నాయకులు బి కే ముత్యాలప్ప, జిల్లా ఉపాధ్యక్షులు రవీందర్ రెడ్డి బలరాముడు శ్రీనివాసులు వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పిలుపునిచ్చారు.

## ఇన్సూరెన్స్, డ్రైవింగ్ లైసెన్సులు తప్పక కలిగి ఉండాలి

-నెరమెట్లలో ఆటోడ్రైవర్లతో సమావేశంలో ఎస్ఐ పి.జనార్ధననాయుడు

ఉరవకొండ, మే 3 ప్రభాతవార్త

ఆటోలకు చెందిన అన్ని రికార్డులను అప్ టూ డేట్‌గా పెట్టుకోవడంతోపాటు ఇన్సూరెన్స్, డ్రైవింగ్ లైసెన్సులు తప్పక కలిగి ఉండాలని యుపీఎస్ ఎస్ఐ పి.జనార్ధననాయుడు అన్నారు. మండల పరిధిలోని నెరమెట్ల గ్రామంలో శనివారం ఆటో డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ పి.జనార్ధననాయుడు మాట్లాడుతూ ఆటోలకు సంబంధించిన రికార్డులను డ్రైవర్లు పోలీస్ స్టేషన్‌లో అందించి పోలీస్ స్టేషన్‌లో ఇచ్చినటువంటి నంబర్లను ఆటోలపై వేసుకోవాలన్నారు. ఆటోలలో ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతికి మించి ప్రయాణీకులను, లగేజ్ ఆటోలలో ప్రయాణీకులను ఎక్కించుకోరాదన్నారు. ఎవరైనా ప్రయాణీకులను ఎక్కువ మందిని ఎక్కించుకున్నా లగేజ్ ఆటోల్లో ప్రయాణీకులను ఎక్కించుకున్నా వారి ఆటోలను సీజ్‌చేసి ఆర్టీవోకు అప్పగించడం జరుగుతుందని స్పష్టం చేశారు.



ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ పి.జనార్ధననాయుడు

# కేతిరెడ్డి చేసిన అభివృద్ధిలో 10-శాతం చేసి చూపించండి...!

**కూటమి ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేసిన వైసీపీ నాయకులు...!**

ధర్మవరం,మే3,(ప్రభాతవార్త)

ధర్మవరం నియోజకవర్గంలో 2019 నుండి 2024 వరకు మా నాయకుడు కేతిరెడ్డి చేసిన అభివృద్ధిలో 10శాతం చేసి చూపించాలని వైసీపీ నాయకులు. ధర్మవరం కేతిరెడ్డి నివాసంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో కూటమి ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.కూటమి ప్రభుత్వంలో దోచుకోవడం దాచుకోవడానికే సరిపోతోందని, అభివృద్ధి ఎక్కడుందని ప్రశ్నించారు.దొంగలే దొంగదొంగ అంటుంటే ప్రజలు నవ్వుతున్నారన్నారు.అధికారంలోకి వచ్చి సంవత్సరకాలమోతోందని పట్టణంలో ఎలాంటి అభివృద్ధి జరిగిందో చెప్పాలని ప్రశ్నించారు.వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో వారి నాయకుడు కేతిరెడ్డి వందలు దాటి, వేలకోట్ల తో అభివృద్ధి చేశారన్నారు.కూటమి ప్రభుత్వంలో ఎక్కడ వేసిన గొంగళి అక్కడేనన్నట్లుగా వుందని,మాయ మాటలు మాని,పట్టణ ప్రజల ప్రయోజనార్థం పనులు చేయాలన్నారు,మా నాయకుడు కేతిరెడ్డి 2019 నుండి 2024 సంవత్సరం నాటికి చేసిన అభివృద్ధిలో 10 శాతం చేసి ప్రజలకు చూపించాలన్నారు, త్రాగునీరు, పేదలకు ఇల్లు, 5 కిలోమీటర్ కు ఒక ఉచిత వైద్యాశాల, కిలోమీటర్కు ఒక సచివాలయం, అంగన్వాడీ సెంటర్లు, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి,రైతులకు ఉచిత ట్రాన్స్‌పార్మర్లు,నియోజకవర్గంలో విద్యుత్ సబ్ స్టేషన్లు,రైల్వే అండర్ బ్రిడ్జిలు, పోతుకుంట, కదిరి గేట్ ఫ్లైఓవర్స్,7కోట్లతో సిసి రోడ్లు,డ్రైనేజ్,గడపగడపపేస్,1పేస్,2,15కోట్లు, మున్సిపల్ కాయగూరల మార్కెట్ 7కోట్ల.50లక్షలు. మూడుఅర్బన్ హెల్త్‌సెంటర్లు.2కోట్ల 40 లక్షలు, తల్లి, బిడ్డ హాస్పిటల్ 12 కోట్లు, మున్సిపల్ ఫండ్ తో 10 కోట్లతో రోడ్లు డ్రైనేజ్ లు, స్వచంద్ర చెత్త. 5 కోట్లు.డంప్ యాడ్ క్లీనింగ్ 5 కోట్ల. కళాజ్యోతి మెయిన్‌రోడ్డు బిటిరోడ్డు 4కోట్లు,జిమ్‌సెంటర్లకు 20 లక్షలు,కాలేజ్ గ్రౌండ్‌లో టెన్నిస్,బాస్కెట్ బాల్ కోర్టుకు 50 లక్షలు,జగనన్న కాలానీల్లో త్రాగునీటికీ, విద్యుత్ లైటింగ్‌కోసం 4కోట్లు,అమృత్ స్కీమ్ నీటి పైపు లైన్, ట్యాంకుల కోసం 2 కోట్లు,ఇలా చెప్పుకుంటూ పోతే కేతిరెడ్డి అభివృద్ధి అంటే ఏమిటో తెలుస్తుందన్నారు,అభివృద్ధి మరచి హద్దులు దాటి మాట్లాడితే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవలిసి వుంటుందని. త్వరలో ప్రజలుఇచ్చే సమాధానం ఎలా వుంటుందో అర్థమ్వోతుందని తెలిపారు వైఎస్సార్ సీపీ నాయకులు.

# రైతులకు సబ్సిడీ వ్యవసాయ పరికరాలు అందజేత



వ్యవసాయ పరికరాలను అందిస్తున్న దృశ్యం

గుడిబండ మే 3 ప్రభాతవార్త

మండల పరిధిలోని సీసీ గిరి గ్రామంలో ప్రభుత్వం మంజూరు చేసిన సబ్సిడీ వ్యవసాయ పనిముట్లను లబ్దిదారులకు అందించారు.ఈ కార్యక్రమంలో తెదేపా జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు మంజునాథ్ పాల్గొని మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతుల అభివృద్ధికి కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రైతుల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్నారని అన్నారు ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ అసిస్టెంట్ మహేష్ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సిద్ధప్ప మాలే గౌడ్ రైతులు నాగన్న సన్నీ రప్ప నాగరాజు పుట్టన్న రంగప్ప తదితర రైతులు పాల్గొన్నారు.

# బిందు సేద్యం పరికరాలను సద్వినియోగం చేసుకోండి

**ఉద్యాన అధికారి కృష్ణతేజ**

బ్రహ్మసముద్రం మే 3 ప్రభాతవార్త

కళ్యాణదుర్గ డివిజన్ నందు ఉద్యాన అధికారి కృష్ణతేజ డ్రిప్ ఎఫ్ఐఆర్ సంబందించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు అలా గే ప్రస్తుతం ఉద్యానా శాఖ ఆంధ్రప్రదేశ్ మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్ట్ వారు 202526 ఆర్థిక సంవత్సరం రైతులకు డ్రిప్ కొరకు ఎస్సీ, ఎస్టీ 2 నుండి 5 ఎకరాల లోపు 100, ఓసి/బీసీ /చిన్న/సన్న కారు రైతులకు 2.50 నుండి 5ఎకరాలకు ఉంటే 90 సబ్సిడి మరియు 5 నుండి 10 ఎకరాల ఓసి/ బీసీ రైతులకు 90 రాయితీ అందిస్తున్నామని మరియు స్ప్రింకలర్ కొరకు ఎస్సీ ఎస్టీ బీసీఓసి లకు 50 రాయితీ అందిస్తున్నట్లు తెలియజేశారు. ఆసక్తి గల రైతులు రైతు సేవ కేంద్రం అధికారులను కలిసి రైతులకు నచ్చిన కంపెనీ డ్రిప్‌ను ఎంచుకుని రిజిస్ట్రేషన్స్ చేయించుకోవాలని తెలియజేశారు. ఈ అవకాశాన్ని కళ్యాణదుర్గం,బెళుగుప్ప, బ్రహ్మసముద్రం రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు.

# నేడు బీసీ గురుకులాల ఇంటర్మీడియెట్ ప్రవేశ పరీక్ష

**- నసనకోట, పేరూరు పరీక్షా కేంద్రాలు**

**- హాజరుకానున్న 778 మంది విద్యార్థులు..**

రామగిరి, మే 3 ప్రభాతవార్త

రామగిరి మండలంలో మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలో ఆదివారం ఇంటర్మీడియట్ ప్రవేశ పరీక్ష నిర్వహించబడుతుందని చీఫ్ సూపర్డెంట్ అమీనా బేగం పేరూరు సూపరింటెండెంట్ రామకృష్ణ శనివారం తెలియజేశారు. మండలంలో నసనకోట పేరూరు పాఠశాలలను పరీక్షా కేంద్రాలుగా నియమించారని, నసనకోటలో 479 మంది విద్యార్థులు పేరూరులో 299 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకానున్నట్టు వారు తెలిపారు. పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని వేసవిని దృష్టిలో ఉంచుకొని విద్యార్థులకు తాగునీటి సౌకర్యాన్ని ఏర్పాటు చేశామని చీఫ్ సూపరింటెండెంట్ తెలిపారు. నసనకోట పరీక్షా కేంద్రానికి డిపార్ట్మెంటల్ ఆఫీసర్‌గా రమాదేవి, పేరూరు పరీక్ష కేంద్రానికి డిపార్ట్మెంటల్ ఆఫీసర్‌గా మాధవి లతను నియమించినట్టు వారు తెలిపారు.

# స్వపరిపాలన సామర్థ్యాల పెంపుపై శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న వజ్రకరూరు సర్పంచ్ మోనాలిసా

**-హార్సీ హిల్స్‌లో 3 రోజులపాటు కొనసాగిన శిక్షణా కార్యక్రమాలు**



హార్సీ హిల్స్‌లో జరుగుతున్న శిక్షణా కార్యక్రమంలో పాల్గొని ప్రజంటేషన్ ఇస్తున్న వజ్రకరూరు సర్పంచ్ మోనాలిసా

ఉరవకొండ, మే 3 ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం, ఇండియన్ స్కూల్ ఆఫ్ డెమొక్రసీ ఆధ్వర్యంలో హార్సీ హిల్స్‌లో మహిళా ప్రజా ప్రతినిధులకు స్థానిక స్వపరిపా లన, సామర్థ్యాల పెంపుదల, పంచా యతీ ఆస్తుల పరిర క్షణ, పంచాయతీల బలోపేతం తదితర అంశాలపై 3రోజులపాటు జరిగిన శిక్షణాకార్యక్రమంలో వజ్రకరూరు సర్పంచ్ మోనాలిసా పాల్గొన్నారు. ఈ సందర్భంగా శిక్షణలో చివరి రోజు సర్పంచ్ మోనాలిసా శిక్షణకు హాజరైన ఇతర సర్పంచులకు మెలకువలను నేర్పిస్తూ 'నీటి సమస్య-దాన్ని ఏవిధంగా పరిష్కరించాలి' అనే అంశంపై ఇచ్చిన ప్రజెంటేషన్ అందరినీ ఆకట్టుకుంది. సహజ వనరులు, రాజకీయాలలో మహిళల యొక్క పాత్ర తదితర అంశాలపై కూడా శిక్షణ కొనసాగింది.

# రేణుమాకులపల్లిలో కౌలు రైతు సంఘం నూతన కమిటీ ఏర్పాటు

**-కమిటీ అధ్యక్షులుగా ఎస్.సురేష్ ఎన్నిక**



రేణుమాకుపల్లిలో జరిగిన కౌలు రైతు సంఘం సమావేశం దృశ్యం

ఉరవకొండ, మే 3 ప్రభాతవార్త

మండల పరిధిలోని రేణుమాకులపల్లి గ్రామంలో కౌలు రైతు సంఘం నూతన కమిటీ శనివారం ఏర్పాటైంది. కౌలు రైతు సంఘం జిల్లా నాయకులు పెద్దముష్టూరు బి.వెంకటేశులు ఆధ్వర్యంలో జరిగిన కౌలు రైతుల సమావేశంలో పలు సమస్యలపై చర్చించిన అనంతరం నూతన కమిటీను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ నూతన అధ్యక్షులుగా ఎస్.సురేష్, ఉపాధ్యక్షులుగా నారాయణస్వామి, కార్యదర్శిగా ఎం.వన్నూరుస్వామి ఎన్నికయ్యారు. వీరితోపాటు ఎ ర్ర లింగన్న, హనుమంతు, లింగరాజు, ఎన్నప్ప, ఈరయ్య, పెద్ద తిప్పయ్య, చిన్న లింగమయ్య, మనోజ్, నగేష్, కంచెన్నలను కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా నాయకులు పెద్దముష్టూరు వెంకటేశులు మాట్లాడుతూ కౌలు రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటిని పరిష్కరించడానికి, హక్కుల పరిరక్షణకు సంఘం తరపున కృషి చేయడం జరుగుతుందన్నారు. కౌలు రైతులు వేలాది రూపాయలు అప్పులుచేసి ముందస్తు గుత్తలు చెల్లించి పంటలు సాగు చేస్తున్నారని అయితే అతివృష్టి, అనావృష్టి కారణంగా తీవ్రంగా నష్టపోవాల్సి వస్తోందన్నారు. ప్రభుత్వం సీసీఆర్‌సీ కార్డులు మంజూరు చేసినా కౌలు రైతులకు సంక్షేమ పథకాలు అందడం లేదన్నారు. సీసీఆర్‌సీ కార్డులను కౌలు రైతులందరికీ పంపిణీచేసి సంక్షేమ పథకాలను వర్తింపజేయాలని కోరారు. ఈ సమావేశంలో కౌలు రైతు సంఘం జిల్లా నాయకులు మోపిడి బి.సుంకన్న, వై.రామమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# వలస కూలీ గుండెపోటుతో మృతి

విడపనకల్లు , మే 3 ప్రభాత వార్త



మృతి చెందిన వలస కూలీ యడ్డనపూడి చంద్రశేఖర్

మండల కేంద్రంలోని భారత్ పెట్రోల్ బంక్ వద్ద నిన్న రాత్రి ఒక వలస కూలీ నిద్రలోనే గుండెపోటుతో మృతి చెందారు. మృతుడిని ప్రకాశం జిల్లా చీమకుర్తి మండలం గుడిపూడివారిపాలెం గ్రామానికి చెందిన యడ్డనపూడి చంద్రశేఖర్ (47)గా పోలీసులు గుర్తించారు. పోలీసుల విచారణలో తేలిన వివరాల ప్రకారం, చంద్రశేఖర్ జీవనోపాధికోసం తనడోజర్ వాహనంతో విడపనకల్లుకు వచ్చి పనిచేస్తున్నారు. నిన్న రాత్రి భారత్ పెట్రోల్ బంక్ సమీపంలో విశ్రాంతి తీసుకుంటున్న సమయంలో ఆయన నిద్రలోనే గుండెపోటుతో మృతి చెందినట్లు పోలీసులు నిర్ధారించారు. స్థానికులు ఉదయం నిద్రలేవని చంద్రశేఖర్‌ను గమనించి, పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. చంద్రశేఖర్ కుటుంబ సభ్యులకు విషయం తెలియజేసి, మృతదేహాన్ని వారికి అప్పగించే ప్రక్రియలో ఉన్నామని సబ్‌ఇన్స్పెక్టర్ ఖాజా హుస్సేన్ తెలిపారు.

# అప్పుల బాధ తాళలేక గిరిజన రైతు ఆత్మహత్య

**-ఇంట్లో ఎవరూలేని సమయంలో ఉరివేసుకున్న దైన్యం**

**-వ్యవసాయం అప్పులు రూ.16 లక్షలు పేరుకుపోయిన ఫలితం**

ఉరవకొండ, మే 3 ప్రభాతవార్త



ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సబావత్ సామునాయక్ మృతదేహం



సబావత్ సామునాయక్ (ఫైల్‌ఫోటో)

ఉరవకొండ రూరల్ సర్కిల్ పరిధిలోని వజ్రకరూరు మండలం రాగులపాడు నాయక్ తండాకు చెందిన సబావత్ సామునాయక్ (44) అనే గిరిజన రైతు అప్పుల బాధ తాళలేక ఆత్మహత్య చేసుకున్నాడు. శనివారం ఇంట్లో ఎవరూలేని సమయంలో ఉరి వేసుకున్నాడు. మృతుని కుటుంబ సభ్యులు, గ్రామస్థులు, వజ్రకరూరు ఎస్ఐ నాగుస్వామి ద్వారా తెలిసిన మేరకు వివరాల్లోకి వెళితే...సబావత్ సామునాయక్‌కు గ్రామంలో 4 ఎకరాల భూమి ఉండగా మరో 5 ఎకరాల భూమిని కౌలుకు తీసుకొని అందులో వ్యవసాయం చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఇటీవలి కాలంలో వ్యవసాయం గిట్టుబాటు కాకపోవడం, గత ఏడాది సాగు చేసిన మిరప పంట, ఈ ఏడాది సాగు చేసిన వేరుశెనగ పంటలకు తీవ్రనష్టం వాటిల్లినట్లు సమాచారం. దీంతో బ్యాంకులు, ప్రైవేటు వ్యక్తుల నుండి వ్యవసాయం కోసం చేసిన అప్పులు 16 లక్షల రూపాయల వరకు పేరుకుపోయినట్లు సమాచారం. దీంతో అప్పులెలా తీర్చాలని నిత్యం మదనపడేవాడని తెలుస్తోంది. ఈ క్రమంలోనే ఇంట్లో ఎవరూలేని సమయంలో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు సమాచారం. మృతుడు సామునాయక్‌కు భార్య సోమక్కబాయి, నలుగురు కొడుకులు అశోక్, పవన్, ఠాగూర్, సాయి ఉన్నారు. సమాచారం అందుకున్న వజ్రకరూరు పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గుంతకల్లు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతుని భార్య పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయండి

**జిల్లా కలెక్టర్‌ను కోరిన ఏపీ సిపిఎస్ఈఏ నాయకులు**



జిల్లా కలెక్టర్కు వినతిపత్రం అందిస్తున్న ఏపీ సిపిఎస్ఈఏ నాయకులు

పుట్టపర్తి, మే 3, ప్రభాతవార్త

ప్రభుత్వం తమకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరుతూ శనివారం ఏపీ సిపి ఎస్ఈఏ నాయకులు జిల్లా కలెక్టర్ టి.ఎస్. చేతన్‌కు వినతిపత్రం సమర్పించారు. ఏపీ సిపిఎస్ఈఏ ఆధ్వ ర్యంలో జరుగుతున్న సిపిఎస్ ఉద్యోగుల చైతన్య యాత్రలో భాగంగా మూడో రోజూ ఉదయం సత్యసాయి జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందించినట్లు తెలియజేశారు. అనంతరం ఆసంఘం రాష్ట్ర గౌరవఅధ్యక్షులు రామాంజనేయులు మాటాడుతూ ఒకటే సర్వీస్ అయినప్పుడు ఒకటే పెన్షన్ ఎందుకు ఇవ్వరని సిపిఎస్, జిపిఎస్, యుపిఎస్ పేర్లతో రకరకాల గా మోసం చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్ర అధ్యక్షులు బాజ్ పఠాన్ మాట్లాడుతూ సిపిఎస్ ఉద్యోగులని ద్వితీయ పౌరులు గా చూస్తున్నారని, ప్రభుత్వ ఉద్యోగ పోటీ పరీక్షల్లో నెగ్గి ఉద్యోగం సాధించామని రికమాండేషన్ ద్వారానో, నామినేట్ చేయబడిన వారమో కాదని ఒకటే సర్వీస్ ఒకటే పెన్షన్ ఎందుకు ఇవ్వరని అందరి ఉద్యోగుల్లా మమ్మల్ని ఎందుకు చూడటం లేదని దుయ్యబట్టారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరిమి రాజేశ్వరరావు మాటాడుతూ మూడు ప్రధాన డిమాండ్ లతో ప్రభుత్వం కు విజ్ఞప్తి చేస్తున్నామని, చైతన్య యాత్ర అయ్యేలోపు మా సమస్య లు పరిష్కారం కాకపోతే సెప్టెంబర్ 1 పెన్షన్ విద్రోహ దినం రోజున విజయవాడ లో పెన్షన్ మార్చ్ చెప్పడతమని తెలియజేశారు.తొలి విడత చిత్తూరు నుండి నంద్యాల వరకు 8 రాయలసీమ జిల్లా ల్లో చైతన్య యాత్ర కార్యక్రమం జరుగుతుందని పాత పెన్షన్ సాధించే వరకు ఉద్యమం ఉదృతం చేస్తూ ముందు కు వెళ్తామే తప్ప వెనుక అడుగు వేసే ప్రసక్తే లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో ఏపీ సిపిఎస్ఈఏ రాష్ట్ర, జిల్లా కార్యవర్గ సభ్యులు రామాంజనేయులు, భాజీ పఠాన్, కరిమి రాజేశ్వరరావు, రామానరసింహ పి.నాగేశ్వరావు, ప్రభాకర్ హరి, నీలం అశోక్, రంగేష్ కుమార్, సహదేవ రెడ్డి అంకాల రెడ్డీ శ్రీనివాస్, ఏపీజీఈఏ జిల్లా అధ్యక్షులు భాస్కర్ రెడ్డీ, ఏపీ యుఎస్ అమర్ చంద్రబాబు, సురేష్, ఎంటిఎస్‌కె.శ్రీనివాస్, ఐసిడిఎస్ సూపరవైజర్ రజిత, కె.శివకుమారి అధిక సంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు.

# పావగడ మున్సిపాలిటీలో స్వచ్ఛతకే అధిక ప్రాధాన్యత

**నూతన అధ్యక్షుడు సుధేష్ బాబు**

పావగడ, మే 3 ప్రభాతవార్త

పావగడ మున్సిపాలిటీలో స్వచ్ఛతకే అధిక ప్రాధాన్యతను ఇవ్వనున్నట్లు మున్సిపాలిటీ నూతన అధ్యక్షుడు సుధేష్ బాబు పేర్కొన్నారు ఇంతకు మునుపున్న మున్సిపాలిటీ అధ్యక్షుడు రాజేష్ తన పదవికి రాజీనామా చేయడంతో ఖాళీగా ఉన్న ఆస్థానానికి శనివారం ఎన్నికలు నిర్వహించారు మున్సిపాలిటీలో 23 మంది కౌన్సిలర్లు ఉండగా కాంగ్రెస్ పార్టీ నాలుగో వార్డ్ కౌన్సిలర్ సుధేష్ బాబు ఒక్కరే నామినేషన్ వేయడంతో ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి తహశీల్దార్ వరదరాజులు తెలిపారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసి మున్సిపాలిటీ నూతన అధ్యక్షులు సుధేష్ బాబు మాట్లాడుతూ.. పావగడ మున్సిపాలిటీ పరిధిలో స్వచ్ఛత కోసం ప్రతి వార్డులోనూ సమావేశాన్ని నిర్వహించి స్వచ్ఛతపై అవగాహన కార్యక్రమాలను జరిపి పావగడలో స్వచ్ఛతను కాపాడేందుకు కృషి చేస్తామన్నారు. ప్రజలకు త్రాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకుంటామన్నారు. పావగడ పట్టణ ప్రవేశద్వారాలకు సుస్వాగతం బోర్డులను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. కూరగాయల పాత మార్కెట్లో కేఎస్ఆర్టీసీ బస్టాండ్ నిర్మాణం చేపడతామని అక్కడ ఉన్న ప్రతిదినం కాయగూరల మార్కెట్‌ను నూతన బస్టాండ్‌కు మారుస్తామని తెలిపారు. నూతన బస్టాండ్‌లో మహిళలకు విశ్రాంతి గదులను నిర్మిస్తామన్నారు. పావగడ మున్సిపాలిటీని రాష్ట్రంలోనే ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు స్థానిక ఎమ్మెల్యే తుముల్, జిల్లా అధ్యక్షులు హెచ్‌విఎంకటేష్, మున్సిపాలిటీ కౌన్సిలర్ల సహకారంతో కృషి చేస్తానన్నారు ఈ సందర్భంగా మున్సిపాలిటీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు శంకర్ రెడ్డి, ప్రమోద్, విశ్వనాథ్, అశోక్, హనుమంతరాయప్ప తదితరులు పాల్గొన్నారు నూతన అధ్యక్షుడు సుధేష్ బాబు అభిమానులు పట్టణంలో బాణసంచా పేలుస్తూ సంబరాలను జరుపుకున్నారు.

# టిడిపి కార్యకర్త ఆవుల కరెప్ప అనారోగ్యంతో మృతి

**రూ పదివేలు ఆర్థిక సాయం అందజేసిన టిడిపి మండల కన్వీనర్ యాతం పోతులయ్య**



మృతుని భార్యకు ఆర్థిక సాయం అందజేస్తున్న కన్వీనర్ యాతం పోతులయ్య

కనగానపల్లి మే 3 ప్రభాతవార్త

మండల పరిధిలోని బద్దలాపురం గ్రామానికి చెందిన తెలుగుదేశం సీనియర్ కార్యకర్త ఆవుల కరెప్ప 65సం శనివారం అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న టిడిపి మండల కన్వీనర్ యాతం పోతులయ్య రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ ఆదేశాల మేరకు మృతుడు ఆవుల కరెప్ప భార్యకు యాతం పోతులయ్య చేతుల మీదుగా పదివేల రూపాయలు ఆమెకు అందించడం జరిగింది. మృతుని కుటుంబ సభ్యులకు అన్నివిధాలుగా తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ టిడిపి నాయకులు మజ్జిగ పోతన్న, గొల్ల వెంకట రాముడు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గిరిజన గురుకుల పాఠశాలల ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోండి

శ్రీ సత్య సాయి జిల్లా, మే 3, ప్రభాతవార్త ప్రతినిధి:

జిల్లాలోఉన్న గిరిజనపాఠశాలల యందు 2025-26 విద్యా సంవత్సరమునకు ప్రవేశముల కొరకు వున్న 3వ తరగతి మరియు 4వ తరగతికి 5వ తరగతికి 6వ తరగతికి, 7వ తరగతికి, 8వ తరగతికి మరియు 9వ తరగతిలో ట్స్ క్రింద లీగి విద్యార్థులచే ఖాళీ సీట్లు నింపడం జరుగుతుందని జిల్లా గిరిజన సంక్షేమ అధికారి మోహన్ రావు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. కావున అడ్మిషన్‌కావాల్సిన గిరిజనబాల,బాలికలువారికి సంబంధిత పాఠశాలల యందు ధరఖాస్తు చేసుకోవాలన్నారు. జిల్లాలోని గిరిజన గురుకుల పాఠశాలలైన 1.ఆంధ్రప్రదేశ్ గిరిజన గురుకుల పాఠశాల (బాలురు) రాగులపాడు, 2.ఆంధ్రప్రదేశ్ గిరిజన గురుకుల పాఠశాల (బాలికలు) గోరంట్ల, 3.ఆంధ్రప్రదేశ్ గిరిజన గురుకుల పాఠశాల (బాలురు) కదిరి , 4.ఆంధ్రప్రదేశ్ గిరిజన గురుకుల పాఠశాల (బాలికలు) కదిరి, 5.ఆంధ్రప్రదేశ్ గిరిజన గురుకుల పాఠశాల (బాలికలు) పెనుకొండ లలో ప్రవేశం కల్పించడం జరుగుతుందన్నారు. ధరఖాస్తు చేసుకొనుటకు ఈనెల 20న అనగా 20.05.2025 తేదీ ఆఖరు అన్నారు. ఉన్న సీట్లే కంటే అదనంగా ధరఖాస్తులు వచ్చినచో జిల్లా గిరిజన సంక్షేమ అధికారిఅనంతపురము, శ్రీ సత్య సాయి జిల్లాల అధికారుల ఆధ్వర్యంలో 30.05.2025 తేదీ న అనంతపురంలోని నవోదయ కాలనీలో గల ఆంధ్రప్రదేశ్ గిరిజన గురుకుల పాఠశాల (బాలికలు) నందు లాటరీ తీయడం జరుగుతుందన్నారు.

# మా సమస్యలు పరిష్కరించండి - సిహెచ్‌ఓల నిరసన



మాగోడు వినండి అంటూ దండం పెడుతూ నిరసన తెలుపుతున్న కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు

శ్రీ సత్యసాయి జిల్లా వైద్యము మే 3 ప్రభాతవార్త

వైద్య ఆరోగ్య శాఖలోని జాతీయ ఆరోగ్య మిషన్ కింద కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లుగా పని చేస్తున్న ఉద్యోగులు గత రెండు సంవత్సరాలుగా జీతాభత్యాల విషయంలో అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారు. తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం వారు చేపట్టిన శాంతియుత నిరసనలో భాగంగా శనివారం సత్యసాయి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం ఎదుట నిరసన నిర్వహించారు.పూర్తి స్థాయి శాంతియుత నిరసనలో భాగంగా శనివారం కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు నిరవధిక సమ్మె 6వ రోజులోకి ప్రవేశించారు. ఈ సందర్భంగా వారు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మరియు రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ కి చేతులు ఎత్తి దండం పెడుతూ తమ సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.6 సంవత్సరాలు పూర్తి చేసిన కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లను క్రమబద్ధీకరించాలని,ఎన్‌హెచ్‌ఎంలోని ఇతర ఉద్యోగులతో సమానంగా 23 ఇంక్రిమెంట్ అమలు చేయాలని,ప్రతి నెల శాలరీతో పాటు ఇన్సెంటివ్ ఇవ్వాలని,ప్రతి సంవత్సరం కనీసం 5 ఇంక్రిమెంట్ ఇవ్వాలని,ఆర్థిక మరియు ఆర్థికేతర సమస్యల పరిష్కారానికి హామీ ఇవ్వాలని. డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చే వరకు తమ శాంతియుత నిరసనలు కొనసాగిస్తామని కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు స్పష్టం చేశారు.

# లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో బంగారు నగలు కాజేయాలని ప్రయత్నించిన స్వీపర్ పై కేసు నమోదు

**సీసీ కెమెరా ఫుటేజీలు పరిశీలించి పోలీసులకు ఫిర్యాదు చేసిన ఆలయ ఈవో**

ఉరవకొండ, మే 3 ప్రభాతవార్త



లక్ష్మీనరసింహస్వామికి మహిళా భక్తురాలు నిలువు దోపిడీ ఇచ్చిన బంగారు, వెండి నగలు

మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిలం లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో మార్చి 18వ తేదీ జరిగిన హుండీ లెక్కింపు సమయంలో హుండీలోని బంగారు నగల మూటను కాజేయాలని యత్నించిన ఆలయంలో అవుట్ సోర్సింగ్ కింద పనిచేసే కోనాపురం గ్రామానికి చెందిన స్వీపర్ శ్రీనివాసులపై కేసు నమోదు చేసినట్లు ఉరవకొండ యుపిఎస్ సీఐ బి.మహనంది శనివారం తెలిపారు. ఈ విషయమై సీసీ కెమెరాలలో నమోదైన దృశ్యాలను పరిశీలించిన అనంతరం ఆలయ కార్యనిర్వహణ అధికారి సాకే రమేష్ బాబు తమకు ఫిర్యాదు చేశారన్నారు. హుండీ లెక్కింపు జరుగుతున్న సమయంలో స్వీపర్ శ్రీనివాసులు బంగారు ఆభరణాల నగల మూటను దురుద్దేశంతోనే పక్కన పెట్టినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారన్నారు. హుండీ లెక్కింపులో నగల మూట కనబడకపోవడంపై హుండీ లెక్కింపు పూర్తి అయిన తర్వాత ఆలయంలో పనిచేసే అర్చకులు బాలాజీ నగల మూట గురించి తమను అడగడంతో స్వీపర్ శ్రీనివాసులు తాను దొంగలించి దాచిపెట్టిన నగల మూటను సాయంత్రం తాను చెత్త ఊడుస్తున్న సమయంలో కనబడిందని తమకు తెచ్చి ఇచ్చాడని ఈవో ఫిర్యాదులో పేర్కొన్నారని తెలిపారు. ఈ విషయమై వాస్తవాలు తెలుసుకోవడానికి గాను సీసీ కెమెరాలలో నమోదైన దృశ్యాలను క్షుణ్ణంగా పరిశీలించడం జరిగిందని ఈవో ఫిర్యాదులో పేర్కొన్నారన్నారు. ఈవో ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగిందని సీఐ వివరించారు.

# మోటార్ బైకు దొంగల అరెస్ట్.... 27 బైకులు స్వాధీనం

**- బ్రూస్పేట పోలీసుల కార్యాచరణ.... ఆరుగురు దొంగల అరెస్ట్**

బళ్లారి, మే03, ప్రభాతవార్త;

నగరంలో వివిధ ప్రాంతాల్లో జరిగిన మోటార్ బైక్‌ల చోరీ కేసులో ఆరుగురు దొంగల్ని బ్రూస్పేట పోలీస్‌స్టేషన్ పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి 27 మోటార్ బైక్‌లు స్వాధీన పరుచుకున్నట్లు జిల్లాఎస్పీ డా.శోభారాణితెలిపారు. నితిన్‌అలియాస్‌కార్తీక్, మాబు బాషా, ప్రకాష్ అలియాస్ నాయకర్ ప్రకాష్, మురళీకృష్ణ, అశోక్, రవి పట్టుబడిన నిందితులుగా పోలీసులు తెలిపారు. ఆరుగురి నిందితుల్ని కోర్టులో హాజరుపరచగా రిమాండ్‌కుపంపినట్లు ఎస్పీ డా.శోభారాణి తెలిపారు. బ్రూస్పేట పోలీస్‌స్టేషన్ పరిధిలో డి.సి.కార్యాలయంలో సర్కిల్‌లో జరిగిన వాహనాల చోరీకి సంబంధించి నిందితుల పట్టివేతకు ఇన్‌స్పెక్టర్ టి.మహంతేష్ నేతృత్వంలో పోలీసు బృందాన్ని నియమించడం జరిగింది. రంగంలోకి దిగిన పోలీసుల బృందం ఆరుగురి నిందితుల్ని అదుపులోకి తీసుకుని విచారించగా వివిధ కంపెనీలకు చెందిన 27 ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నట్లు, వీటి విలువ సుమారు రూ.10,70,000 గా జిల్లా ఎస్పీ శోభారాణి తెలిపారు.

# ఎమ్మెల్యే జన్మదిన వేడుకల్లో పాల్గొనండి

అగళి, మే 3 ప్రభాతవార్త

మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్.రాజు టిటిడి బోర్డు మెంబర్ జన్మదిన వేడుకలు 4వ తేది ఆదివారం మడకశిర పట్టణంలో ఘనంగా జరుపుతామని జడ్పిటిసి ఉమేష్, కన్వీనర్ కుమారస్వామి తెలిపారు. 4వతేది ఉదయం 9గంటలకు మడకశిర మండలం ఆర్.అనంతపురం గ్రౌండ్ దగ్గర గజమాలతో ఎమ్మెల్యేకు స్వాగతం పలుకుతారు. అక్కడి నుంచి ర్యాలీగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన జన్మదినోత్సవ వేడుకల్లో పాల్గొంటారని తెలిపారు. కావున ఈ కార్యక్రమానికి అగళి మండలం నుంచి అత్యధికంగా నాయకులు, కార్యకర్తలు, ప్రజలు బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# గుంతకల్-చిక్కజాజూరు రైలును మంగళూరుకు పొడిగించాలంటూ కన్నడనాడు రైతుసంఘం డిమాండ్

బళ్లారి, మే03, ప్రభాతవార్త;



జిల్లా ఛేంబర్ సంస్థ అధ్యక్షుడు యశ్వంతరాజ్ నాగిరెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న కన్నడనాడు రైతు సంఘం నాయకులు

గుంతకల్ నుంచి చిక్కజాజూరుకు వెళ్లే రైలు ( రైలు నం. 57415) మంగళూరు వరకు పొడిగించాలని కన్నడనాడు రైతుసంఘం నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు వినతి పత్రాన్ని జిల్లా ఛేంబర్ ఆఫ్ కామర్స్ సంస్థ అధ్యక్షుడు యశ్వంతరాజ్‌రెడ్డి నాగిరెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు. ప్రతిరోజూ బళ్లారి మీదుగా సంచరిస్తున్న గుంతకల్-చిక్కజాజూరు రైలును మంగళూరు సెంట్రల్ వరకు పొడిగిస్తే నిరుపేద కుటుంబాలకు చెందిన విద్యార్థుల విద్యాభ్యాసానికి, రైతులకు, పుణ్యక్షేత్రాలకు వెళ్లే ప్రయాణికులకు, వ్యాపారులకు, నిరుపేద రైతులకు, పార్శ్వవాయ రోగులకు మంగళూరులో తక్కువ ఖర్చుతో వైద్య సౌలభ్యాలు కల్పిస్తుండడం వల్ల అక్కడికి వెళ్లి వచ్చేందుకు ఎంతగానో అనుకూలమవుతుందని, కావునా ఈ రైలును మంగళూరు వరకు విస్తరించాలని కన్నడనాడు రైతు సంఘం నాయకులు ఈశ్వరప్ప మెనసిన కోరారు. దీనికి స్పందించిన ఛేంబర్స్ సంస్థ అధ్యక్షుడు యశ్వంతరాజ్ నాగిరెడ్డి మాట్లాడుతూ హుబ్లీ రైల్వే డీఆర్ఎంకు ఈ మేరకు లేఖ రాసి తెలియపరుస్తామని, అంతేగాకుండా ప్రత్యేకంగా సంప్రదించి విజ్ఞప్తి చేస్తామని తెలిపారు .ఈ సందర్భంలో పదాధికారులు హెచ్.శ్రీనివాసరెడ్డి, నాగిరెడ్డి, సి.మర్రెగౌడ తదితరులు పాల్గొన్నారు.

# మండలానికి మూడు ప్రధానమంత్రి సూర్యోదయ పాఠశాలలు మంజూరు

**- ఒక్కో పాఠశాలకు కోటి ప్రకారం నిధులు**

అగళి, మే 3 ప్రభాతవార్త

అగళి మండలంలో 3 ఉన్నత పాఠశాలలో ప్రధాన మంత్రి సూర్యోదయ పాఠశాలలు మంజూరు అయినట్లు ఎంఇఓ చంద్రశేఖర్‌నాయుడు తెలిపారు. ఈసూర్యోదయ పాఠశాలలో విద్యార్థులకు మెరుగైనసౌకర్యాలు ఉంటాయని, ఆటస్థలం, గ్రంథాలయం, సైన్స్ ల్యాబోరేటరీ, మంచి ఫర్నీ చర్‌తో కూడిన గదులు అన్ని మెరుగైన సౌకర్యాలు ఉంటాయని, ఇప్పటికీ ఒక్కో పాఠశాలకు కోటి రూపాయలు విడుదలయ్యే అవకాశాలు ఉన్నాయి. మూడు సంవత్సరాల్లో ఈ నిధులు విడుదలవుతాయి. కోటికన్నా ఎక్కువ కూడా సూర్యోదయ పాఠశాలలకు నిధులు విడుదలయ్యే అవకాశాలు ఉన్నాయి.

04ATP03_04ATP03.qxd 03-05-2025 PM 11:07 Page 1



# కూటమి వచ్చాక తాగునీరు పనులు శరవేగంగా సాగుతున్నాయి...

## తాగునీటి పైప్ లైన్ పనుల ప్రారంభోత్సవంలో అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి.



ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలుకుతున్న అధికారులు



తాగునీటి పైపులైన్ పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తదితరులు.

అనంతపురం రూరల్, మే 3 ప్రభాతవార్త :

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాతనే తాగునీటి పనులు చేరవేగంగా ముందుకు సాగుతున్నాయని అనంత అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు. అనంత రూరల్ మండలం ఏ నారాయణపురం పంచాయతీలోని తపోవ నంలో శనివారం ఆర్.డబ్ల్యూ.ఎస్ వాటర్ పైప్ లైన్ పనులకు భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి పెద్ద ఎత్తున టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీ నాయకులు పాల్గొ న్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ జల్ జీవన్ మిషన్ కింద 97కోట్లతో తాగునీటి పథకం పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. రాప్తాడు, అనంత పురం రూరల్, అర్బన్ లోని 4పంచా యతీలకు నీరు అందిస్తామని ఇక 4పంచాయతీల పరిధిలో తాగునీటి సమస్య ఉండదన్నారు.గత ప్రభుత్వంలో ఎక్కడి పనులు అక్కడే నిలిచిపో యాని కానీ కూటమి ప్రభుత్వం వచ్చిన ఈ 10నెలల కాలంలోనే పనులు వేగంగాసాగుతు న్నాయని,మరో రెండు మూడు నెలల్లో పనులు పూర్తి చేసి నీరు అందిస్తామన్నారు. అనంత నగరానికి కూడా మరో 60ఎం.ఎల్.డి. వాటర్ ప్లాంట్ అందుబాటులోకి వస్తుందని 20 రోజుల్లో ఈ పనులు పూర్తి చేసి మంత్రి పయ్యావుల కేశవ్ చేతులమీదు గాప్రారంభిస్తావ ఏని ముఖ్య మంత్రి చంద్రబాబు సహకారం తోనేఈ పనులువేగంగా సాగుతున్నా యన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషలాఫీసర్ సురేష్, ఈ ఓ ఆర్ డి వెం కట నాయుడు, గ్రేడ్ 1 పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ బాబు, ఆర్డబ్ల్యూఎస్ అధికారులు, ఏపిఎం రవి, మాజీ సర్పంచ్ నాగరాజు, టిడిపి నాయకులు, స్టోర్ డీలర్లు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే దగ్గుపాటిని కలిసిన ఏడీసీసీ, డీసీఎంఎస్ ఛైర్మన్లు

## - కేశవరెడ్డి, నెట్టెం వెంకటేషులకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే దగ్గుపాటి

అనంతపురం అర్బన్, మే 3 ప్రభాతవార్త

ఏడీసీసీ బ్యాంక్ నూతన ఛైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి, డీసీఎంఎస్ ఛైర్మన్ నెట్టెం వెంకటేష్‌లు, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తో మర్యాదపూర్వకంగా భేటి అయ్యారు. శనివారం అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ నివాసంలో ఇద్దరు నాయకులు ఎమ్మె ల్యేని కలిశారు. తాజాగా ఇద్దరికి ఛైర్మన్లుగా ప్రభుత్వం అవకాశం ఇవ్వడంతో ఈ భేటి జరిగింది. ఇద్దరు నాయకులు ఎమ్మెల్యేని ఘనంగా సత్కరించారు. అనంతరం వారిద్దరికి ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ కోసం గత కొన్నేళ్లుగా కేశవరెడ్డి, నెట్టెం వెంకటేష్ చాలా కష్టపడి పని చేస్తున్నారన్నారు. ఇన్ని రోజులు ఎలాంటి పదవులు ఆశించకుండా పార్టీ విజ యం కోసం పని చేశారన్నారు. అలాంటి ఇద్దరి నాయకులకు అధిష్టానం సముచిత గౌరవం ఇచ్చిందన్నారు. ఏడీసీసీ బ్యాంక్‌ను మరింత ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లేలా పని చేయాలని సూచించారు. అలాగే డీసీఎంఎస్ సేవలు మరింత విస్తృతం చేసేలా నెట్టెం వెంకటేష్ పని చేస్తారని ఆకాంక్షిం చారు. ఎమ్మెల్యే దగ్గుపాటికి ఇద్దరు నాయకులు ప్రత్యేకంగా కృతజ్ఞ తలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో సింగ నమల నియో జకవర్గ టిడిపి ద్విసభ్య కమిటీ సభ్యుడు ఆలం నరసానా యు డు, మాజీ జెడ్పిటిసి రామలి ంగారెడ్డి, అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కోనంకి గంగారామ్‌లు పాల్గొన్నారు.



ఎమ్మెల్యేకు పుష్పగుచ్చాలు అందజేస్తున్న దృశ్యం

# ఫ్యాక్షన్ చేస్తానన్న వ్యక్తితో మ్యాచ్ ఫిక్సింగా

## - ఎస్వీ రవీంద్రారెడ్డికి కోర్టు ఆదేశాలు ఉన్న రానివ్వని విషయంలో నోరు మెదపలేదే అక్రమ కేసులు బనాయించినప్పుడు కళ్ళు మూసుకున్నావా ఐదేళ్లు ఎక్కడికి వెళ్లావు రామ్ భూపాల్ - మున్సిపల్ చైర్మన్ జేసి ప్రభాకర్ రెడ్డి

తాడపత్రిటౌన్, మే 3 ప్రభాతవా ర్తసిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రాంభూపాల్ రెడ్డి పై మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం తాడిపత్రి పట్టణంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి పాత్రికేయుల సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక ఛానల్ నిర్వహించిన డిబేట్లో సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రాంభూపాల్ రెడ్డి తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డికి వత్తాసు పలికాడని హైకోర్టు ఆదేశాలు ఉన్న పెద్దారెడ్డిని తాడిపత్రిలోకి అనుమతించడం లేదని చెప్పడంపై మున్సిపల్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ఐదు సంవత్సరాలుగా తనపై తన కుమారుడిపై మహిళా కౌన్సిలర్ల పై కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయించినప్పుడు రాంభూపాల్ ఎక్కడికెళ్లాడని ప్రశ్నించాడు. తన ప్రధాన అనుచరుడు ఎస్ వి రవీంద్రారెడ్డి కి కూడా హైకోర్టు ఆదేశాలు ఉన్న అనుమ తించని విషయాన్ని గుర్తు చేశారు. అప్పటి పోలీసు లు ఐదు సంవత్సరాల పాటు రవీంద్రారెడ్డిని తాడిపత్రి పట్టణంలోకి రానివ్వకుండా అడ్డుకున్నప్పుడు కళ్ళు మూసుకుపోయాయా అంటూ ఆవేశంతో ఊగిపోయా రు. ఏ పార్టీ అధికారంలోకి వచ్చిన ఫ్యాక్షన్ చేస్తానని పెద్దారెడ్డి బహిరంగంగా చెప్పిన వ్యక్తికి ఎలా మద్దతు పలుకుతారని, ఏమైనా మ్యాక్స్ ఫిక్సింగ్ జరిగిందా అని అనుమానం వ్యక్తం చేశారు. రాంభూపాల్ రెడ్డి నేను అనుకుంటే నీ ఆస్తుల చిట్టాను కూడా బయటికి తీయగలను నాకంటూ కొన్ని విలువలు ఉన్నాయని తెలిపారు. తాడిపత్రి ప్రజల కోసం పెద్దారెడ్డిని ఎట్టి పరిస్థితుల్లో ను పట్టణంలోకి రానివ్వమని జె.సి తెగేసి చెప్పారు.



సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ జె.సి

# అప్పుల అమరావతిని, పుణ్యభూమి అంటున్న ప్రధాని !

అనంతపురం, మే 3 ప్రభాతవార్త బ్యూరో

"మింగను మెతుకు లేదు మీసాలకు సంపంగి నూనె" అప్పుచేసి పప్పుకూడు" సామెతలు అమరావతికి అచ్చు గుద్దినట్లు సరిపోతాయి అని ఏపీ వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.వి.రమణ, జిల్లా అధ్యక్షులు జీ.నారాయణరెడ్డి, జిల్లా కార్యదర్శి ఏ శ్రీనివాసులు ఒక ప్రకటనలో ఆరోపించారు. అప్పులు చేయడమే ఆంధ్ర ప్రజల పుణ్యమని, అందుకే అమరావతి పుణ్యభూమి అని ప్రధాని, ముఖ్యమంత్రి తేల్చేశార న్నారు. రాష్ట్రం విడిపోయి పీకలలోతు కష్టాల్లో పడి, అప్పుల పాలై శ్రీలంకను తలపిస్తున్న నేటి తరుణంలో లక్షల కోట్లు అప్పుచేసి మహానగరాన్ని నిర్మిం చడం ఎంతవరకు సబబు, ఏదైనా ఒక నిర్మాణం చేయాలన్నా, ఒక స్థిరాస్తిని కొనాలన్నా మిగులు డబ్బు ఉండాలంటారు. లేకుంటే డెడ్ క్యాపిటల్ అయిపో యి, వడ్డీలు నెత్తిన పడతాయి అనేది కామన్ సెన్స్. అలాంటిది అప్పు చేసి నిర్మించడం ఏ రకం అభివృద్ధి, అంతేకాకుండా నిన్నటి వరకు అమరావతి, రాష్ట్ర ప్రగతికే అంటున్న వారు, నిన్నటి దినం అమరావతి పునర్నిర్మాణానికి హాజరైన సందర్భంగా అమరావతి నిర్మాణం మొత్తం భారతదేశానికే బలమైన పునాది అని, ఇంద్రలోకం, దేవేంద్ర లోకం అని పొగుడింపులు,అంటే పొత్తులో ఉంటే పొగడ్తలు, లేకుంటే బూతులు. సినిమా రిలీజ్ చేసినట్లు రాజధానిని కూడా రెండవసారి రిలీజ్ చేశారు అని ఆరోపించారు. పెట్టుబడులు నిల్, పొగడ్తలు ఫుల్ ఆపరేషన్ సక్సెస్, పేషంట్ డైడ్ అంతేకాకుండ, పది సంవత్సరాలుగా అమరావతి అభివృద్ధికి కేంద్రం ఎంతో చేసిందని బాబుకి మించి అబద్ధాలు. కానీ విభజన చట్టంలోని ఒక్క హామీ కూడా కాల పరిమితిలో చేస్తామని కానీ, అమరావతికి గ్రాంట్ రూపేనా ఇంత ఇస్తామని కానీ, వెనుకబడిన ప్రాంతాలకు మేలు చేస్తామని మాట వరసకు కూడా చెప్పకపోవడం, వెనుకబడినరాయలసీమ, ఉత్తరాంధ్ర ప్రజలకు తీవ్ర నిరాశను మిగిల్చిందన్నారు. రాష్ట్రం విడిపోయిన సందర్భంగా శ్రీకృష్ణ, శ్రీరామకృష్ణన్, బోత్సన్ కన్సల్టెన్సీ లాంటి మేధావులు, అధికార, అభివృద్ధి వికేంద్రీకరణ ద్వారానే రాష్ట్రం వృద్ధి చెందుతుందని చెబితే ప్రధాని, ముఖ్యమంత్రి కేంద్రీకరణ ద్వారానే విరాజిల్లుతుందని తేల్చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మేల్కొని రాజధాని, మహానగరంగా నిర్మించాలనే మాట పక్కన పెట్టి, అమరావతిలో అసెంబ్లీ, హైకోర్టు,అధికారుల నివాస నిర్మాణా లతో సరిపెట్టి, మిగిలిన డబ్బును మూడు ప్రాంతాలలో సమంగా ఖర్చు చేసి, అభివృద్ధిని వికేంద్రీకరించాలి, అప్పుడే రాష్ట్రం భవిష్యత్తుకు బంగారు బాటలు వేసిన వారు అవుతారు.లేకుంటే ప్రాంతాల మధ్య చిచ్చులు రేగి, మరొక్కసారి ఈ రాష్ట్రం ముక్కచెక్కలైపోవడానికి కారకులవుతారన్నారు.

# ఏడీసీసీ చైర్మన్‌ను సత్కరించిన వడ్డెర నేతలు

అనంతపురం కల్చరల్, మే 3 ప్రభాతవార్త

అనంతపురం నగరంలోని టిడిపి నాయకులు ఏడీసీసీ బ్యాంక్ చైర్మన్‌గా ఎన్నికైన ముంటిమడుగు కేశవరెడ్డి, టూ మాన్ కమిటీ సభ్యులు నరసా నా యుడును వారి స్వగృహంలో శనివారం టిడిపి నాయకులు వడ్డే సిమెంట్ పోలన్న, కుంచపు వడ్డే వెంకటేశులు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి శుభా కాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలుగు దేశ ం పార్టీ కోసం అహర్నిశలు కృషి చేస్తూ, బాధ్యతగా తెలుగుదేశం పార్టీని బలో పేతం చేస్తూ.. కార్యకర్తలను ప్రోత్సహిస్తూ, టిడిపి పార్టీ కార్యక్రమాలను ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేసి బడుగు బలహీన వర్గాలను ఆదుకుంటూ, ఆదరణ అభిమానాలు పొందిన కేశవరెడ్డికి తెలుగుదేశం పార్టీ అధిష్టానం గుర్తించి అనంతపురం ఏడీసీసీ బ్యాంకు చైర్మన్‌గా ఎన్నుకోవడం చాలా సంతో షకరణమని, అదే విధంగా బ్యాంకు ద్వారా రైతు లకు మరింత సేవా చేసే అవకా శం వచ్చిందని ఆనందం వ్యక్తం చే స్తూ శుభాకాంక్షలు తెలియ జేశా రు. ఈ కార్యక్రమంలో సు ధాకర్, లక్ష్మన్న, మంజు, వెంకట్రాముడు, తదితరులు పాల్గొన్నారు.



ఏడిసిసి చైర్మన్‌ను సత్కరిస్తున్న వడ్డెర సంఘం నేతలు

# మెల్‌బోర్న్‌లో వైఎస్ఆర్‌సిపి గ్లోబల్ కనెక్ట్ పర్యటన విజయవంతంగా కొనసాగింది

**( మొదటి పేజీ తరువాయి )** చేపట్టిన వైఎస్ఆర్‌సిపి గ్లోబల్‌కనెక్ట్ పర్యటన మే 3వ తేది శనివారం మెల్‌బోర్న్‌లో ఘనంగా కొనసాగింది. మల్టీ కల్చరల్ ఆస్ట్రేలియ నగరమైన మెల్‌బోర్న్‌లో నిర్వహజంచిన కార్యక్రమంలో వైకాపా మద్దతు దారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలూరు సాంబశివారెడ్డి మాట్లాడుతూ.. వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఒక రాజకీయ నాయకుడిని మించిన స్టేటస్ మెన్, అభివృద్ధికి మార్గం చూపుతూ అభివృద్ధికి మార్గం చూపుతూ సంక్షేమాన్ని సుస్థిరంగా నిర్మించే నేత. ఆయన తన మేనిఫెస్టోను ప్రజలతో ఓ నైటుకు ఒప్పందంగా భావించి దానిని ఒక వేదంలా పాటించి పాలించారన్నారు. 99 శాతం హామీలు అమలు చేసిన ఘనత దేశంలో ఏ ప్రభుత్వానికి లేదని, అది ఒక్క వైఎస్ఆర్‌సిపికే దక్కిందన్నారు. అధికారం కోసం కాదు, బాధ్యతగా పని చేసిన నాయకుడు వైఎస్.జగన్‌మో హన్‌రెడ్డి అన్నారు. వైఎస్ఆర్ సిపి పాలనలో 2019 నుంచి 2024 మధ్య జరిగిన విప్లవాత్మక మార్పులను ఈ సందర్భంగా నిశితంగా వివరించారు. 15004 సచివాలయాలు, 2.6 లక్షల వాలెంటీర్లు, 17 మెడికల్ కాలేజీలు, ఫ్యామిలీ డాక్టర్; ఆరోగ్యశ్రీ విస్తరణ, అమ్మఒడి, నాడునేడు, ఇంగ్లీష్ మీడియం, డిజిటల్ తరగతులు, ట్యాబ్‌లు, విద్యాదీవెన, వసతి దీవెన, సంక్షేమం, 4.47 లక్షల కోట్లు నేరుగా లబ్దిదారుల ఖాతాల్లోకి, 13 కోట్ల లావాదేవీలు, ఆర్థికాభివృద్ధి, 13 లక్షల కోట్లు పెట్టుబ డులు, అమలు దశలో ఉన్న మెగా ప్రాజెక్టులు, పోర్టులు, ఏయిర్ పోర్టులు, రహదారులు, గృహ నిర్మాణాలు, వ్యవసాయ గోదాములు, ప్రత్యక్ష రాజకీయ వేదిక కంటే సామాజిక మాధ్యమాలలో నిజాల గళం పెరుగుతోందని వివరించారు.



హాజరైన వైఎస్ఆర్‌సిపి మద్దతు దారులు

అపద్ధాలకు గళం ఇస్తే మనం వాస్తవాలకు శబ్దం ఇవ్వాలి, డేటా గణాంకాలు గ్రాఫ్‌లు, ఇవే మన ఆయుధాలు, ఈ పోరాటంలో ప్రవాసాంధ్రులు ముఖ్యమైన పాత్ర పోషించాలన్నారు. మెల్‌బోర్న్ టీం కలసి కట్టుగా పని చేయడం వల్ల ఈ సమావేశం విజయవంతంగా జరిగిందని, ఈ ఆత్మీయత సమిష్టి శక్తి ప్రపంచ వ్యాప్తంగా వైఎస్ఆర్‌సిపిని మరింత బలోపేతం చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆస్ట్రేలియా వైఎస్ఆర్‌సిపి కన్వీనర్ సూర్యనారాయణరెడ్డి, మెల్‌బోర్న్ కన్వీనర్ కృష్ణరెడ్డి, పార్టీ మద్దతు దారులు పాల్గొన్నారు.

# నేడు మాదిగ ఎమ్మెల్యేల ఆత్మీయ అభినందన సభ

## - జాతీయ అదనపు ప్రధాన కార్యదర్శి బండారు శంకర్

అనంతపురం న్యూటౌన్, మే 3 ప్రభాతవార్త

మాదిగ ఉద్యోగుల సమాఖ్య ఆధ్వర్యంలో మాదిగ సామాజిక వర్గ ఎమ్మె ల్యేలను సత్కరించాలని నిర్ణయించినట్లు ఆ సంఘం నేతలు పాల్గొన్నా రు. ఈ కార్యక్రమాన్ని అనంతపురంలోని మాసినేని గ్రాండ్ హోటల్లో మే 4 న సాయంత్రం 5 గంటలకు ఏర్పాటు చేస్తున్నట్లు వారు తెలిపారు. ఇందులో భాగంగా 2024 ఎన్నికల్లో నూతనంగా ఎన్నికైన మాదిగ ఎమ్మెల్యేలు మడక శిర ఎమ్మెల్యే, టీటీడీ బోర్డు మెంబర్ రాజుని, శింగనమల ఎమ్మెల్యే బం డారు శ్రావణిశ్రీని, కొడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి, నంది కొట్కూరు ఎమ్మెల్యే గిత్తా జయసూర్యని సత్కరించడానికి ఆహ్వానించడం జరిగిందని వారు తెలిపారు. అదే విధంగా జాతీయ అధ్యక్షులు ఆచార్య చిలుమూరి శ్రీని వాస రావు, రాష్ట్ర అధ్యక్షులు దేవరపల్లి బిక్షాలు అతిథులుగా హాజరు కాను న్నట్లు తెలిపారు. అందువల్ల ఉమ్మడి అనంతపురం జిల్లాకు చెందిన మాదిగ ఉద్యోగులు తప్పకుండా సభకు హాజరై విజయవంతం చేయాలని పిలు పునిస్తున్నాం. ఈమేరకు ఏర్పాట్ల నిమిత్తం జిల్లా ఉపా ధ్యాయ భవన్‌లో జరిగిన సమా వేశంలో బండారు శంకర్‌తో పా టు జిల్లా అధ్యక్షులు బండారు కదిరప్ప, జాతీయ కార్యవర్గ స భ్యుడు సాకే అమర్‌నాథ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు యల్లప్ప గారి గం గాధర్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బండారు చంద్రశేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి నాగభూషణ, జిల్లా అధ్యక్షులు మన్నెపాకుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జాతీయ అదనపు ప్రధాన కార్యదర్శి బండారు శంకర్

# పంటలకు రక్ష భూసార పరీక్ష - డిఎవో ఉమామహేశ్వరమ్మ

రాప్తాడు, మే 3 ప్రభాతవార్త

రైతులు నేలలో లభ్యమయ్యే పోషకాలపై అవగాహన పెంచుకోవడం వలన ఏ నేలలో ఏ పంట వేస్తే మంచి దిగుబడులు వస్తాయో తెలుసుకుని పంటలు వేయడం వలన ఆశించిన దిగుబడులు సాధిం చవచ్చని డిఎవో ఉమామహేశ్వ రమ్మ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని రైతు పొలంలో భూసార పరీక్షలు కోసం మట్టి నమూనా సేకరణ విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మోతాదుకు మించి రసాయన ఎరువులు వాడడం, పంట వ్యర్థాలను కాల్చడం వలన నేలకు అవసరమైన సూక్ష్మజీవులు చనిపోయి, నేల సారవంతం కోల్పోయి కాలుష్యానికి గురవుతుందని ఆవేదన వ్యక్తం చేసారు. భూసార పరీక్షలతో నేలలో లభ్యమయ్యే పోషకాలతో పాటు చౌడు గుణాలు, ఎక్కువ సున్నం కలిగిన గుణాలను కూడా తెలుసుకుని తద్వారా ఎరువుల యాజ మాన్య పద్ధతులు చేపట్టడం వలన పంటలపై పెట్టే పెట్టుబడి ఖర్చులు తగ్గిం చుకోవ చ్చని రైతులకు సూచించారు.

సుమారు వందల ఎకరాల్లో మట్టి నమూ నాలు సేకరించి అంతర్జాతీయ మెట్ట ప్రాంత పంటల పరిశోధనా సంస్థలో పరిశీలన చేపట్టి సంబంధిత కార్డులను ఉచితంగా రైతులకు అందించడం జరిగిందన్నారు. ఈ ఏడాది సుమారు వేల ఎకరాల్లో మట్టి నమూనాలు సేకరించి పరీక్షించడానికి ప్రణాళి కలు సిద్ధం చేసి, ఆ దిశగా నిరంతరం కృషి చేస్తున్నామన్నారు. సు మారు 13 రకాల లభ్య పోష కాల స్థాయిని పరీక్షించి, తదుపరి పంటకు ఎరువుల యాజమాన్య పద్ధతు లతో కూడిన భూసార పరీక్షా కార్డును కేవలం వంద రూపాయలకే రైతులకు అందించడానికి సిద్ధంగా ఉన్నామని, మండలంలోనే రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఏవో శ్రీనాథ్‌రెడ్డి ,ఎంఏఓ శ్రీవాణి, ఏఈఓ రంజిత, విఏఏ శ్రీనివాసులు, చెన్నకేశ వులు, కొండారెడ్డి, కదిరప్ప తదితరులు పాల్గొన్నారు.



రైతులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం



పోస్టర్లను విడుదల చేస్తున్న దృశ్యం

# ఆర్డిటిని కాపాడుకుందాం - ఏపీ దివ్యాంగుల హక్కుల పోరాట సమితి

అనంతపురం అర్బన్, మే 3 ప్రభాతవార్త

ఆర్డిటిని కాపాడుకుందాం (సేవ్ ఆర్డిటి) అనే నినాదంతో ఏపీ దివ్యాంగుల హక్కుల పోరాట సమితి, అనంతపురం జిల్లా శాఖ ఆధ్వర్యంలో, కలెక్టరేట్ కార్యాలయం ఎదురుగా ఉన్న ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ విగ్రహానికి పూలహారం వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఎఫ్‌సిఆర్ఏ (ఫారిన్ కాంట్రిబ్యూషన్ రెగ్యులేషన్ యాక్ట్) లైసెన్స్‌ను కేంద్రం క్యాన్సిల్ చేయడం విదేశీ నుంచి వచ్చే నిధులు పూర్తిగా నిలిచిపోవడంతో, సంస్థలో పనిచేసే ఉద్యోగుల విషయంలో అయితేనేమి, దివ్యాంగుల విషయంలో ఆర్డిటి నిధులు నిలిపివేతతో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న దివ్యాంగులు జీవితాలలో ఆందోళనకరంగా మారిన సమక్షంలో ఈ కార్యక్ర మం చేయడం జరిగింది. సోమవారం కలెక్టరేట్లో కలెక్టర్ గారికి అసోసియేషన్ తరపున అర్జీ ఇవ్వడం జరుగుతుంది. శాంతి యుతంగా కలెక్టరేట్ ఎదురుగా టెంట్ వేసి రిలే నిరాహార దీక్ష చేస్తామని ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ హరినాథ్ రెడ్డి తెలిపారు. అంతేకాకుండా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న అందరి ఎమ్మె ల్యేలు మరియు మంత్రులు ఎంపీలతో కలిసి వినతి పత్రాలు అందజేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు సాకే ఆంజనేయులు, రాష్ట్ర అధ్యక్షుడు షఫీ, ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ హరినాథ్ రెడ్డి, జిల్లా మహిళా కార్యదర్శి సర్ఫు నిసా, వికలాం గుల సహాయకుడు సుధాకర్, మరియు నబి రసూల్, ఇతర దివ్యాంగులు పెద్ద ఎత్తున పాల్గొని నివాళులు అర్పించడం జరిగింది.



ఆర్డిటి వ్యవ స్థాపకులు ఫాదర్‌విన్సెంట్ ఫెర్రర్ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న దృశ్యం



మాట్లాడుతున్న ఏపీ దివ్యాంగుల హక్కుల పోరాట సమితి నేతలు

# పాత్రికేయులు విలువలతో కూడిన విధులను నిర్వర్తించాలి

## - జనసేనపార్టీ నాయకులు కత్రిమల సుబ్బు, అడ్వకేట్ సతీష్ - ఘనంగా ప్రపంచ పత్రికా స్వేచ్ఛా దినోత్సవం

## - సీనియర్ పాత్రికేయులు గద్దల మల్లికార్జున, రౌతుల నాగరాజుకు ఘనసన్మానం

పామిడి, మే 03 ప్రభాతవార్త

పాత్రికేయులు విలువలతో కూడిన విధులను నిర్వర్తిస్తూనే సమా జంలో పత్రికా రంగానికి ఉన్నటువంటి కీర్తి ప్రతిష్టలను ఇనుమ డింపజేయాలని జనసేనపార్టీ నాయకులు కత్రిమల సుబ్బు, అడ్వ కేట్ సతీష్ పేర్కొన్నారు. ప్రపంచ పత్రికా స్వేచ్ఛా దినోత్సవాన్ని పురష్కరించుకుని శనివారం పాత్రికేయులకు శుభా కాంక్షలను తెలియజేసిన జనసేనపార్టీ శ్రేణులు సీనియర్ పాత్రికేయులు గద్దల మల్లికార్జున, రౌతుల నాగరాజులను ఘనంగా సన్మానించి వారిచేత కేక్‌ను కట్ చేయించారు. ఈసందర్భంగా వారు మాట్లా డుతూ సమాజాభివృద్ధికి ఎనలేని కృషి చేస్తున్న పాత్రికేయులు ప్రభుత్వా నికి ప్రజల మధ్య వారధులుగా ఉన్నారని ప్రజా స్వామ్య వ్యవస్థలో వారి పాత్ర కీలకం అన్నారు. సమాన త్వాన్ని పెంపొందించి మాన వ హక్కులను పరిరక్షించటమే జనసేనపార్టీ లక్ష్యం అన్నారు. సమాజంలో విలువలతో జీవి ంచటం చాలా అవసరం అని జీవితంలో ఎంత సంపాదించాం అన్నది ముఖ్యం కాదని సంపాదించిన దానిలో కొంత తోటి వారికి తోడ్పాటు ను అందించినప్పుడే మానవజన్మ దన్యం అవుతుందన్న పవన్‌కళ్యాన్ ఆశయా లకు అనుగుణంగా ముందుకు సాగుతున్నామని వివరించారు. సీనియర్ పాత్రికేయులు గద్దల మల్లికార్జున, రౌతుల నాగరాజు మాట్లాడుతూ సమాజ ంలో అసమానతలను తొలగించి మానవ హక్కులను కాపాడుతూ స్వేచ్ఛా యుత ప్రపంచాన్ని సాధించటానికి కృషి చేస్తామని తెలిపారు. ప్రజాప్రయోజనాలే లక్ష్యంగా వారి సమస్య లను ఎప్పటిప్పుడు అధికారుల ద్వార ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తూ మానవతా విలు వలను పెంపొందించి సమాజాభివృద్ధికి పాటుపడుతామని తెలియజేశారు. ఈకార్యక్రమంలో పాత్రికేయులు భీమాచౌదరీ, రాచేపల్లి శ్రీనివాసులు, రమణా రెడ్డి, సూర్యనారా యణ, కిరణ్, సుబ్బు, కంబిరెడ్డి, బాలాజీ, రాజు, జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి షేక్షావలి, కార్యదర్శి లాలు, నాయకులు వడ్డే రాము, సూర్య, రామాంజనేయులు, జమీర్, ఖాజా తదితరులు పాల్గొన్నారు.



సీనియర్ పాత్రికేయులను సన్మానిస్తున్న జనసేనపార్టీ నాయకులు



కేక్‌ను కట్ చేస్తున్న సీనియర్ పాత్రికేయులు గద్దల మల్లికార్జున, రౌతుల నాగరాజు

# ఖాధర్‌పేట వైసీపీ నాయకులు మధన్‌మోహన్‌రెడ్డి మృతి

## - నివాళులు అర్పించిన ఆపార్టీ నేతలు

పామిడి, మే 03 ప్రభాతవార్త

మండల పరదిలోని ఖాధర్‌పేట ప్రభుత్వ చౌకాదాన్యపు డిఫో డీలర్, వైసీపీ నాయకులు మధన్‌మోహన్‌రెడ్డి శనివారం అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ వై.శివరాంరెడ్డి తనయుడు యువనాయకులు వై.భీంరెడ్డి, పామిడి జడ్పీటీసీ సభ్యురాలు లావనూరు శోభామధుసూదన్‌రెడ్డి భర్త వైసీపీ కిసాన్‌సెల్ రాష్ట్ర కార్యదర్శి లావనూరు మధుసూదన్‌రెడ్డి, గుత్తి మార్కెట్‌యార్డ్ మాజీ చైర్మెన్, పార్టీ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ పెమ్మక చెన్నకేవరెడ్డి గ్రామానికి చేరుకుని మధన్‌మోహన్‌రెడ్డి మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించిన వారు మృతుని బావ బైపిరెడ్డి, కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. వైసీపీకి విధేయుడుగా ఉంటూ పార్టీ నిర్మాణంలో కీలకంగా వ్యహరిస్తూ గెలుపే లక్ష్యంగా ఎనలేని కృషి చేసిన మధన్‌మోహన్‌రెడ్డి మృతి పార్టీకి తీరనిలోలు అన్నారు. మధన్‌మోహన్‌రెడ్డి కుటుంబానికి పార్టీ, మేమ ంతా ఎళ్ళవేళలా అండగా ఉంటామని దైర్యంగా ఉండాలని భరోసా ఇచ్చారు. అనంపల్లి సర్పంచు నారాయణస్వామి, నీలూరు రమణారెడ్డి, పామిడి జోజోడే కుమార్, ఎద్దులపల్లి వీరాంజనేయులు, పాళ్యం సురేష్ తదితరులు మధన్‌మోహన్‌రెడ్డి మృతదేహానికి నివాళులు అర్పించారు.



మృతదేహానికి నివాళులు అర్పిస్తున్న లావనూరు మధుసూదన్‌రెడ్డి.



మధన్‌మోహన్‌రెడ్డి కుటుంబ సభ్యులకు భరోసా కల్పిస్తున్న పెమ్మక చెన్నకేశవరెడ్డి.

# రాజధాని బుక్ స్టాల్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే జె.సి



బుక్ స్టాల్ ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే జె.సి

తాడిపత్రిటౌన్, మే 3 ప్రభాతవా ర్తతాడిపత్రి పట్టణ ంలోని గాంధికట్ట వద్ద నూతన ంగా ఏర్పాటు చేసిన రాజధాని బుక్ స్టాల్ మరియు స్టేషనరీ ను శనివారం ఎమ్మెల్యే జెసి అస్మిత్ రెడ్డి ప్రారంభించారు. ముందుగా నిర్వాహకులు ఎమ్మెల్యేకు ఘనంగా స్వాగ తం పలికారు. అనంతరం ఎమ్మె ల్యే రిబ్బన్ కత్తిరించి బుక్ స్టాల్ ను ప్రారం భించి నిర్వాహకుడు సునీల్‌కు శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ కార్యక్ర మంలో పాస్టర్ ప్రకాష్ బాబు, కో ఆప్షన్ మెంబెర్ బింగి ప్రభాకర్, 33వ వార్డు కౌన్సిలర్ విజ్జి, 34వ వార్డు ఇంచార్జ్ పావురాల శీనయ్య, 270వ బూత్ ఇంచార్జ్ సూరి, రాజేష్, సునీల్,అనిల్, ఇషాక్, బోస్, తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ పాత్రికేయుడు వంశీకృష్ణకు మాతృ వియోగం



కేశమ్మ మృతదేహానికి నివాళు లర్పిస్తున్న ఏపీయూడబ్ల్యూజే అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు

పుట్టపర్తి, మే 3, ప్రభాతవార్త

సీనియర్ పాత్రికేయుడు బుక్కపట్నం కు చెందిన వంశీకృష్ణ కు మాతృవియోగం కలిగింది. వంశీకృష్ణ మాతృమూర్తి చాగలేటి కేశమ్మ(70) శనివారం హఠాన్మరణం చెందారు. ఈ సందర్భంగా ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు సి.పుల్లయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి డి బాబుల తోపాటు పలువురు సీనియర్ పాత్రికేయులు, మీడియా మిత్రులు ప్రజాప్రతినిధులు ఆ యన స్వగృహం చేరుకొని ఆమె భౌతికకానికి నివాళులర్పించారు. ఆదివారం వారి స్వగ్రామం బుక్కపట్నంలో అంత్యక్రియలు నిర్వహించను న్నారు. అంత్యక్రియలకు పలువురు ప్రముఖులు హాజరుకానున్నట్లు తెలుస్తున్నది.